హైదరాబాదు ఎడిషన్

HYDERABAD EDITION

ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్యచిత్రాలతో, తాజా సినీవార్తలతో వెలువడుచున్నది.
తప్పక చదవండి

ఉదయం
హైదరాబాదు
బుధవారం
22-10-1975
THE ANDHRAPATRIKA
Regd, H/HD-231

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం: 62
సంచిక: 197
పుటలు: 6
వెల: 25 పైసలు

అందమైన ఉంగరాలు
స్వచ్ఛమైన వజ్రాలవి
బా ఫాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రటన్ బజారు, మద్రాస్-3.

ప్రభుత్వోద్యోగాల్లో వెనుకబడిన తరగతులవారికి 75% కేటాయింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 22: ప్రభుత్వోద్యోగాలలో 75 శాతం హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల వారికి కేటాయించినప్పుడే, ఈ వర్గాలు పురోభివృద్ధి సాధించగలవని, రాష్ట్ర విద్యుచ్ఛక్తి, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి శ్రీ జి. రాజారామ్ నిన్న సాయంత్రం ఇక్కడ సూచించారు.

నగర నాయీబ్రాహ్మణ సభ ఆధ్వర్యాన జరిగిన దసరా సమ్మేళనంలో శ్రీ రాజారామ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటూ, దేశంలో 85 శాతం జనాభాగల హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతులు తరతరలుగా నిర్లక్ష్యం చేయబడినవని అన్నారు. ఈ వర్గాలకు ఇప్పుడు కేటాయిస్తున్న ఉద్యోగాలు చాలవని, జనాభా ప్రాతిపదికన్నే అని జరగాలని ఆయన అన్నారు.

సమ్మేళనానికి శ్రీ బి. నారాయణదాస్ అధ్యక్షత వహించారు. ప్రధానకార్యదర్శి శ్రీ సి. హెచ్. బాలముకుంద్ మంత్రికి మెమొరాండం సమర్పించారు. ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ పి. రామచంద్రరావు స్వాగతం చెప్పారు.

మంత్రి శ్రీ రాజారామ్ తమ ప్రసంగం కొనసాగిస్తూ, సమాజంలోని అన్నిమతాల వారికి సమానావకాశాలు లభించినప్పుడే సామాజిక న్యాయం కలుగజేయడం సాధ్యం కాగలదని అన్నారు. వెనుకబడి, తరగతుల వారి ఆర్థికాభివృద్ధి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవలసిందిగా ఆయన ఉద్బోధించారు. సంబంధిత వర్గాలకు చెందిన అధికారులు, వెనుకబడిన వర్గాల ఆర్థిక ప్రగతి కార్యక్రమాలకు నేతృత్వం వహించడం వల్ల, కొంత జాప్యం జరుగుతున్నదేమోనని, శ్రీ రాజారామ్ సందేహం వ్యక్తపరిచారు.

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రసంగిస్తూ, కులవృత్తి సంఘాలు ఏర్పడడంలో దోషం లేదని, ఆ కులాల ఆర్థికాభ్యున్నతికి ఈ సంఘాలు దోహదం చేయుగలవని సేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముదిరాజ మహాసభ అధ్యక్షుడు శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ (ఎం.ఎల్.ఎ.) సూట్లూమరియూ వెనుకబడిన జాతులు సంఘం టిరం కావలసిన అవసరాన్ని వక్కాణించారు.

రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీ బాబూలాల్‌వర్మ సూట్లూమరియూ వెనుకబడిన కులాల విద్యార్థుల కోసం ఈ ఏడాది రాష్ట్రంలో 23 వసతి గృహాలు నెలకొల్పబడ్డాయని చెప్పారు. రాజధానిలో బాలికలకు ఒక వసతిగృహం ఏర్పడగలదని ఆయన అన్నారు.

శ్రీయుతులు జి. మల్లేశం, వై. వెంకటయ్య, సత్యమూర్తి, ఎం. సాందు, లక్ష్మణ రాజ నైద్య, వినయకుమార్, ఎన్. బాలకృష్ణ ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ ఎం. రాధాకృష్ణ నందన సమర్పణ చేశారు.



ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు గత శుక్రవారం మార్కాపురం తాలూకాలో ముళారిపల్లి రిజర్వాయరు స్కీముకు ప్రారంభోత్సవం జరిపిన దృశ్యం. ఆర్థికమంత్రి శ్రీ పి. రంగారెడ్డి, చిన్న నీటి వనరుల మంత్రి శ్రీ అనం వెంకటరెడ్డి కూడా చిత్రంలో వున్నారు.

దోమల నిర్మూలన కార్యక్రమం సమీక్ష

హైదరాబాదు, అక్టోబరు 21: జంట నగరాలలో దోమకాటు నరుపు చేయడంలో మరిన్ని స్వచ్ఛంద సంస్థలకు సంబంధం పెట్టాలని, ముఖ్యంగా విద్యార్థులను కలుపుకోవాలని దోమకాటు, మలేరియా నిర్మూలనోద్యమ విషయాల సమన్వయ సంఘం నేటి సమావేశంలో నిశ్చయించింది. నగరపాలక సంఘం స్పెషలాఫీసరు శ్రీ ఎస్. లూథర్ ఇప్పటి వరకు జరిగిన కృషిని సమీక్షించారు.

ఇటీవల కురిసిన వర్షాలు మామూలంగా చాలా గంటలు ఏర్పడి దోమలకు అనిస్థానరలుగా తయారయిన వని ఈ సంఘం అభిప్రాయపడింది. మలేరియా సూచనకొద్దిగా 5 గంటలలో కలిపివే దోమ గ్రుడ్లను నాశనం చేయడమే గాక ముందుండు దోమల అక్కడ నుంచి బయలుదేరకుండా నిరోధించడానికి ఏలపురుగుందని చెప్పారు. వివిధ వార్డులలోను తాలిసింత సూచనను నిల్వచేసే పుంపా పన్నారు.

ఆయా వార్డు కార్యాలయాల నుంచి ఉచితంగా ఈ సూచనను తీసుకుని నీటిగుంటలలో కొద్ది కొద్దిగా కలుపవలసిందిగా విద్యార్థులను, స్వచ్ఛంద సేవా సంస్థలను సంఘం కోరింది.

మలేరియా దోమలు జనించడం ప్రధానంగా బావులలోను, ఇండ్ల పైనుండి ఒవర్ హెడ్ టాంకులలోను జరుగుతుంది. కనుక ఈపారి కార్యక్రమంలో భాగంగా వాటిలోకి లార్వాను తినేసే చేపలను వదలాలని, పార్టిగేస్ వాడాలని సంఘం నిర్ణయించింది.

ఒవర్‌హెడ్ టాంకులను కప్పి వేయవలసిందిగాను పూలకుండీలలో డబ్బాలలో నీటిని నిల్వ చేయవద్దని హెచ్చరించింది.

నగరంలో ప్రస్తుత ఏడాదిలో మలేరియా వ్యాధి వ్యాప్తి అదుపులోకి తేగలిగామని, పైగా ఈ వ్యాధి తగ్గుముఖం కూడా పట్టిందని శ్రీ లూథర్ సభ్యులకు తెలియజేశారు.

గత మూడు మాసాలలో 130 వేల ఇండ్లలో దోమలను చంపే రసాయనం ప్రయోగించబడింది. ఇంకా అవసరం వున్న వారు నగరపాలక సంఘం 43339 నెం. టెలిఫోన్‌కు తెలిపి సహాయం పొందవచ్చు.

వంజాగుట్ట, సంజీవరెడ్డినగరు అసిఫ్ నగరులలో చెదురుగా పుట్టు ముంకినీటి గుంటలలో దుబ్బుగా పెరిగే మొక్కలను నగరపాలక సంఘం తొలగించి వేసింది. ఆ మొక్కల వలన కూడా అక్కడ దోమలు పుట్టుతూ వుంటాయి.

మూసీలోగు, పెద్ద కాలువలలోను మలేరియా సూచనకొరకు 500 "గప్పీ"లను లేడి వుంచాలని ఈ సంఘం నిశ్చయించింది. ఈ కాలువలలోనే నీరు అక్కడక్కడ నిలిచిపోయి దోమల జననానికి కారణమవుతున్నది.

నగరంలో అయా వార్డులలో క్రింద తెలిపిన తేదీలలో ఇంటింటికీ సిబ్బంది వెళ్ళి దోమల నిర్మూలన మందులను వాడుతారు.

సెనాంది, కీజల, నార్త్‌లాలగూడా రైల్వే వర్క్‌షాప్‌లలో 22వ తేదీన, సెంట్రల్‌జైలు, బజారి అలావా, వింటర్‌బస్తీలలో 23న, పురానాపూల్, గోండికి బేరి, నార్త్‌లాలగూడాలలో 24న, ఈ మూడు చోట్లతో పాటు దిగంపేటలో 25న ఈ మందులు వాడుతారు.

మావో కిసింజర్ సమావేశం

పెకింగ్, అక్టోబరు 22: అమెరికా విదేశాంగమంత్రి శ్రీ కిసింజర్ నిన్న చైనా అధ్యక్షులు శ్రీ మావోసేటుంగ్‌ను కలుసుకున్నారు. మావో నివాసంలో సాయంత్రం 4 గంటలకు సమావేశం ప్రారంభమయింది. ఒక గంట 45 ని. సేపు ఈ సమావేశం జరిగింది.

శ్రీ కిసింజర్ తమ ప్రతినిధివర్గ సభ్యులు ఏడుగురిని మొదట శ్రీ మావోకు పరిచయం చేశారు. ఆ పిదప మావో, శ్రీ కిసింజర్ మాట్లాడుకున్నారు. ఆ సమయంలో వారితోపాటు పెకింగ్‌లోని అమెరికా అనుసంధాన సంస్థ ప్రధానాధికారి జార్జిబుష్, విదేశ వ్యవహార విభాగం డైరెక్టరు నిస్టన్ లార్డ్ ఇద్దరూ వున్నారు.

అంతకుముందు శ్రీ కిసింజర్ చైనా ఉప ప్రధాని శ్రీ టింగ్‌సిమావోసింగ్‌తో గంటసేపు మాట్లాడారు.

శ్రీ కిసింజర్— చైనా అధికారుల మధ్య జరిగిన సమావేశాలలో అమెరికా అధ్యక్షులు శ్రీ ఫోర్డ్ చైనా సందర్శనకు తేదీ నిర్ణయించబడినట్లు అమెరికన్ వర్గాలవారు తెలియజేశారు.

బూజుపట్టిన సంప్రదాయాలకు స్త్రీలు స్వస్తి చెప్పాలి: ప్రధాని

తూర్పు బెర్లిన్, అక్టోబరు 21: బూజుపట్టిన సంప్రదాయాలను విడనాడవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ప్రపంచ మహిళలకు విజ్ఞప్తి చేశారు.

అంతర్జాతీయ మహిళా సంవత్సరం పండుగలో నిన్న ఇక్కడ జరుగుతున్న ప్రపంచ మహాసభ ప్రారంభమైంది. సభకు శుభాకాంక్షలను పంపిస్తూ శ్రీమతి గాంధి అనేక దేశాలలో, ఆసియా, ఆఫ్రికా దేశాలలో స్త్రీలకు ఇంతకన్న చురుకైన భూమిక నిర్వహించగలశక్తి వున్నదని, కాని తరచుగా, సామాజిక దోరణులు వారిని సంప్రదాయాలకు కట్టి పడేస్తున్నాయని చెప్పారు.

స్త్రీలకు పురుషులతో సమానంగా వుండే హక్కు వున్నదని, అందువల్ల వారు బూజుపట్టిన సంప్రదాయాలను విడనాడాలని ఆమె కోరారు. స్త్రీలు తమ మేధాసంపత్తిని, శక్తిని ఉపయోగంలో పెట్టాలని, లేనినాడు మానవ జాతియొక్క శక్తి సామర్థ్యాలు పూర్తిగా వినియోగం కావని, భవిష్యత్తు అవసరాలను మనం పూర్తిగా తీర్చగలిగే స్థితిలో వుండవని ఆమె చెప్పారు.

స్త్రీలు తమ హక్కుల కోసం పోరాడుతున్నారంటే వారికి ఇల్లు, మాతృత్వం అక్కర్లేదనికాదని, కాని ప్రతి స్త్రీ అంతర్భక్తులు, శక్తి సామర్థ్యాలను పూర్తిగా పెంపొందించుకోగలగాలని ఆమె సూచించారు.

నిన్న సభలో శ్రీమతి గాంధి సందేశాన్ని చదివి వినిపించారు. సభలో 131 దేశాలకు చెందిన సుమారు 2000 మంది డెలిగేట్లు, పరిశీలకులు పాల్గొంటున్నారు.

సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ వాల్డ్‌హీమ్ ఒకసందేశాన్ని పంపిస్తూ స్త్రీలు తమకు కల అవకాశాలను, తమ సమస్యలను మరింత బాగా గుర్తించేట్లు చేయడమే అంతర్జాతీయ మహిళా సంవత్సరం యొక్క లక్ష్యమని చెప్పారు. క్రీడులో ఇంకా స్త్రీలకు పురుషులతో సమాన హక్కులు లభించడం లేదని ఆయన పేర్కొన్నారు.

'సమానత్వం, అభివృద్ధి, శాంతి' అనే అంశంపై ఈ సభలు జరుగుతున్నాయి.

రష్యా చేమరో భూగర్భ అణ్వస్త్ర పరీక్ష

ఉస్సూరి, అక్టోబరు 21: రష్యా నేడు ఆర్కిటిక్‌లో నొవాయాజెమ్లయా దీవిసైగం ప్రయోగ ప్రాంతంలో భూగర్భ అణ్వస్త్ర పరీక్ష నిర్వహించిందని సీస్మాలాజికల్ ఇన్‌స్టిట్యూట్ ప్రకటించింది. ఈ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరు ప్రొ. హార్కన్ బాల్ ఈ విషయం విడమరిస్తూ భారతీయ కాలమానం ప్రకారం ఇవాళ సాయంత్రం 5—34 ని. లకు ఇది జరిగిందని చెప్పారు. మూడు రోజులలో రష్యా ఇలాంటి పరీక్ష జరపడం ఇది రెండవసారి. వెనుకటి సంవత్సరాలకంటె ఈ ఏడాది ఈ పాటవ పరీక్షల కార్యక్రమం మరింత చురుకుగా వుండగలదని ఈ తాజా పరీక్ష నిశ్చయం చేస్తోందని ఆయన అన్నారు.

శ్రీమతి గాంధికి నోబుల్ బహుమతి విజేత మద్దతు

లండన్, అక్టోబరు 21: భారతదేశంలో ద్రవ్యోల్బణాన్ని జయించడంగా అరికట్టినందుకుగాను, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని. ఆమె ప్రభుత్వాన్ని నోబుల్ బహుమతి, నెహ్రూ బహుమతి అందుకున్న డచ్ అర్థికవేత్త ప్రొఫెసర్ జాన్ టిండ్ బెర్గన్ ప్రశంసించారు.

హేగ్‌లో లోక్‌సభ సభ్యుడు శ్రీ పి. ఉన్ని కృష్ణన్ ఆయనను పోయినవారం కలుసుకున్న సందర్భంలో ఆయన శ్రీమతి గాంధీని తాము బలపరుస్తున్నామని చెప్పారట.

అనేక సమస్యలలో సతమతమవుతున్న భారతదేశంవంటి దేశానికి శ్రీమతి గాంధి ఒక్కరే నాయకత్వం వహించగలరని ప్రొఫెసర్ టిండ్ బెర్గన్ అన్నట్లుగా ఉన్ని కృష్ణన్ చెప్పారు.

భద్రతా మండలి సభ్యత్వానికి పాక్-భారత్ పోటీలో పీటముడి

న్యూయార్క్, అక్టోబరు 21: ఈ సంవత్సరాంతానికి భారీకాల భద్రతామండలి స్థానానికి నిన్న జరిగిన ఎన్నికలలో భారత్—పాకిస్తాన్‌ల మధ్య ఏర్పడిన ప్రతిష్టంభన ఆరు పోలింగుల తరువాతకూడా పరిష్కరించబడకపోవటంతో సమితి సమావేశం బుధవారానికి వాయిదాపడింది. ఈ ఆరు పోలింగులలోనూ భారత్, పాకిస్తాన్‌లలో ఏ దేశానికీ మూడింట రెండువంతుల ఓట్లు రాకపోవటమే యిందుకు కారణం.

అంతకుముందు జరిగిన ఎన్నికలలో రుమేనియా, ఫిలిప్పీన్స్, పనామా, పెరూ, లిబియా భద్రతామండలికి ఎన్నుకోబడ్డాయి.

నిన్న మధ్యాహ్నం మొదట బాలెట్ జరిగిన తరువాత పోటీనుండి తప్పుకుంటున్నట్లు ఫిలిప్పీన్స్ ప్రకటించింది.

భద్రతామండలిలో మిగిలివున్న స్థానం భర్తీకి జరిగిన ఆరవ విడత పోలింగ్‌లో పాకిస్తాన్‌కు 72, భారత్‌కు 58 వోట్లు వచ్చాయి.

సమస్య తేలకపోవడంలో 142 దేశాలు గల మండలి సమావేశాన్ని బుధవారానికి వాయిదా వేయాలని మారిషస్ సూచించగా పెనామా బలపరచింది.

ఏ పోలింగ్‌లోనూ పాల్గొనని దేశాలు మూడు. అందులో ఒకటి శ్రీలంక.

పోలింగ్ తీరునుబట్టి భారత్‌కు వాగ్దానం చేసిన అనేక దేశాలు తమ వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదని, దాదాపు 40 దేశాలుగల ఆఫ్రో-ఆసియా కూటమి పాకిస్తాన్‌కు దాదాపుగా పూర్తిమద్దతు యిచ్చిందనీ విదితమైంది.

తూర్పుఐరోపా సోషలిస్టు కూటమి, భారత్ పొరుగురాజ్యాలలో కొన్ని, ఇతర ప్రాంతాలలోని రాజ్యాలలో కొన్ని భారత్ బలాన్ని యించుమించు 59 లో నిలబెట్టాయి.

ఎన్ని బాలట్‌లు జరిగినా భారత్, పాకిస్తాన్‌లలో దేనికీ మూడింట రెండువంతుల మెజారిటీ వచ్చేది అసాధ్యమని పసిగట్టిన ఆసియన్ రాజ్యాల కూటమి అనతికాలపు నోటీసుతో సమావేశాన్ని బుధవారానికి వాయిదా వేయడానికి అంగీకరించింది.

ఆ పోలింగ్‌లోనూ పాల్గొనని దేశాలు మూడు. అందులో ఒకటి శ్రీలంక.

పోలింగ్ తీరునుబట్టి భారత్‌కు వాగ్దానం చేసిన అనేక దేశాలు తమ వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదనీ

హోమియోపతి

హోమియోపతి వైద్యవిధానమును తెలుగులో వర్ణించినది. వివరములకు— ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ (సేకండ్‌ప్లోర్) 3/186, మౌంట్ రోడ్, మద్రాసు — 600002.

ఉషా

పవర్ కెపాసిటర్స్

(విద్యుచ్ఛక్తి బోర్డు జరీమా విధించబడినది)

రెడి స్టాకులనుండి అభించును.

1 KVAr to 100 KVAr

ఆథరైజుడు స్టాకిస్టులు:

సదర్న్ కెపాసిటర్స్

393, మింట్ వీధి,

మద్రాసు 600001.

ఫోన్: 37900/38993.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్

10-2-3, ఏ. సి. గార్డ్స్,

ఇంతెఖాబ్ మంజిల్, హైదరాబాద్ — 500004.

టెండరు నోటీసు

మా అవసరమునకు మించి ఉన్న దిగుమతి చేయబడిన మరియు ఉపయోగించిన సీల్డు ట్రాక్టర్లు "మంచి పనిచేసే / ఎక్కడ ఎలా ఉన్నవి అలా" కొనుగోలు చేయుటకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

RS 09 East German Tractor — 43 నెంబర్లు

కార్పొరేషను పేరున రు. 10—30 లు లొక్కముగా లేక డిమాండు డ్రాఫ్టు రూపంగా చెల్లించి అమ్మకపు షరతులను వగైరాలను తెలుపు టెండరు స్పెసిఫికేషను కార్పొరేషను యొక్క సేల్స్ అండ్ పర్చసుల్ మేనేజరు నుండి పొంద వచ్చును. టెండర్లు 5—11—1975వ తేదీ మధ్యాహ్నం 12 గంటలవరకు అంగీకరింపబడును. హాజరు కాదలచే టెండరుదార్లు సమక్షంలో అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు సదరు టెండర్లు తెరువబడును.

టెండరుతో బాటు ధరావత్తు సొమ్ము రు. 500/— లు లొక్కముగా లేక డిమాండు డ్రాఫ్ట్ రూపంలో జతపరచవలెను. ధరావత్తు సొమ్మువేసి ఆఫరు అచ్చితముగా నిరాకరింపబడగలవు.

సీల్డు ట్రాక్టర్లు పరీక్షకొరకు అభించగల స్థలము టెండరు షెడ్యూలులో తెలుపబడును.

ఎట్టి కారణములు తెలుపకుండా ఏదైనా టెండరును పూర్తిగా లేక పాక్షికముగా అంగీకరించుటకు లేక ఏదైనా లేక అన్ని టెండర్లను నిరాకరించుటకు ఈ శ్రీంది సంతకందారు అధికారము పొందియున్నారు.

సి. యం. వినాయకరావు,
సేల్స్ అండ్ పెర్చసుల్ మేనేజరు.

స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సస్

ఆంధ్రా యూనివర్సిటి, వాల్తేరు.

ఒక సంవత్సరం కూడదనుకోండి

కళాశాల చదువులకు అద్భుతమైన అవకాశాలు

1975—76 విద్యాసంవత్సరంలో ఈ శ్రీంది కరస్పాండెన్స్ కోర్సులలో విద్యాభ్యాసానికై భారత దేశంలో గల అర్హతలున్న అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. పూర్తి చేయబడిన దరఖాస్తులు చేరుటకు తేది 15 డిసెంబరు 1975 తుది గడువు.

అభ్యసింపచ్చే కోర్సులు	బోధనాభాష
1. రెండేండ్లు ప్రీయూనివర్సిటి (ఎస్. ఎస్)	ఇంగ్లీషు లేక తెలుగు
2. మూడేండ్లు బి. ఏ. డిగ్రీ (ఎస్. ఎస్)	ఇంగ్లీషు మాత్రం
3. మూడేండ్లు బి. కాం. డిగ్రీ (ఎస్. ఎస్)	ఇంగ్లీషు మాత్రం

క్రమబద్ధమైన కళాశాల విద్యకు నిర్ణయింపబడిన పాఠ్య ప్రణాళిక, ఇతర అంశాలు వీరికి కూడ వర్తిస్తాయి. ఆదే పరీక్షలు నిర్వహించి యూనివర్సిటీచే క్రమబద్ధమైన విద్యార్థులకు యిచ్చే విధంగానే డిగ్రీలు యివ్వబడతాయి.

ఆసక్తి గల అభ్యర్థులు రు. 5.00 (ఐదు రూపాయలు మాత్రం) మనిఆర్డరు ద్వారా మాత్రమే చెల్లించి ప్రవేశమునకు సంబంధించిన ప్రాస్పెక్టసు, సిలబసు, ఎగ్జామినేషన్ కొరకు దరఖాస్తు ఫారములను పొందవచ్చును. మనిఆర్డరు కూపను పై ఎందుకు డబ్బు చెల్లించినది స్పష్టంగా వ్రాయవలెను. లొకము, చెలానులు, చెక్కులు, డిమాండు డ్రాఫ్టులు అంగీకరించబడవు.

ప్రొఫెసర్ కె. వి. శివయ్య,
డైరెక్టర్.

40 యేండ్లకు జీవితం ప్రారంభమౌతుంది

జీవితాన్ని చీకుచింతా లేకుండా గడిపేందుకు మీరు ఏర్పాట్లు చేసుకున్నారా ?

వృద్ధాప్యం చెప్పిరాదు. ఆ సమయానికి తగిన రక్షణ కల్పించుకోలేదని ఆ తర్వాత బాధపడకండి. మీ దైనందిన, మామూలు జీవితంలో పడి, మీ శ్రేయస్సును నిర్లక్ష్యంచేయక, రిటైరైన తర్వాత మీ జీవితాన్ని సుఖప్రదంగా గడిపేందుకు, వృద్ధాప్యాన్ని ఎదుర్కొనేందుకు తగిన రక్షణను కల్పించుకోండి.

రిటైర్‌మెంటు ఇంకా సుదూరంలోవుందని భావించేవారిలో మీరూ ఒకరైతే, మీరు ఆలోచించలేని మీ భవిష్యత్‌నుగురించి సిండికేట్ బ్యాంక్ ఆలోచిస్తుంది. ఆకర్షణీయమైన "రిటైర్‌మెంటు సెక్యూరిటి సర్టిఫికేట్లను" బ్యాంకు ఏర్పాటు చేసింది. నేడే రిటైర్‌మెంటు సెక్యూరిటి సర్టిఫికేట్లను కొనండి.

సిండికేట్ బ్యాంక్

50 యేండ్ల ప్రవృద్ధిగల బ్యాంక్

హెడ్ ఆఫీసు : మణిపాల్ (కర్నాటక)

ప్రకటన

శ్రీ బాలాజీ ఏజన్సీస్, విజయవాడ.
కవ ద్రవ ఫలితములు :
బహుమతి నెంబరు : 50. అదృష్ట నెంబరు : 8, 22, 23, 26, 149

తెనాలి మునిసిపాలిటి నోటీసు

తెనాలి మునిసిపాలిటీలోని శ్రీ కోగంటి జయ్య మునిసిపల్ హైస్కూలులో అటెండరుగా పనిచేసి సెలవు మీద వెళ్లిన శ్రీ వేముల పాపారావు అనువతను తేది 9—6—75 నుండి సెలవు దరఖాస్తు చేసుకొనుట మరియు పనికి హాజరు కాకుండా యున్నందున సదరు శ్రీ వేముల పాపారావు తేది 30.10.75 లోగాగాని తేది 30—10—75 తేదీనగాని పనిలోనికి హాజరు కావలసినదిగా కోరడమైనది. సదరు నిర్ణీత గడువులోగా హాజరు కానిపక్షం ఆతనిని ఉద్యోగము నుండి తొలగించబడునని ప్రకటించడమైనది.

(సం.) యన్. బాల కిష్టారావు,
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.
మునిసిపల్ ఆఫీసు, తెనాలి, తేది 17.10.75

స్వాతంత్ర్యయోధుల పెన్షన్లు: రాష్ట్ర సలహాసంఘం సిఫార్సు

హైదరాబాదు, అక్టోబరు 21: స్వాతంత్ర్య సమరయోధుల రాష్ట్రీయ సలహా సంఘ సమావేశం నిన్న ఉదయం సచివాలయం కమిటీహాలులో శ్రీ వీరహనుమాన్ వెంకటనారాయణ అధ్యక్షతను జరిగింది.

శ్రీ మంగళంపల్లి చంద్రశేఖర్ ప్రతిపాదించిన ఈ క్రింది తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి.

స్వాతంత్ర్య సమరయోధుల పెద్దమండి స్వాతంత్ర్య జయంతి సంవత్సరములోనే అనగా 15—8—72 నుండి 14.8.73 వరకు భారత ప్రభుత్వానికి అందిన దరఖాస్తులకే 15—8—72 నుండి పింఛను మంజూరు చేస్తామని చేయబడిన నిర్ణయం అసమంజసము అన్యాయము అని కమిటీవారు అభిప్రాయపడుతున్నారు.

భారత ప్రభుత్వమునకు స్వా. స. యోధులు పంపిన అనేక దరఖాస్తులు జైలుసర్టిఫికెట్టు చివరకు అనేక స్థితుల్లో కూడా పోయినట్టు కనబడినట్టు వారే అంగీకరించియున్నారు. దరఖాస్తులను వారు పరవేసి పంపినట్టుగా దరఖాస్తుదారు లే ఋజువు చూపించాలనటం సబబుకాదు. కనుక స్వా.స. యోధులు జయంతి సంవత్సరంలో జిల్లా కలక్టరు, రాష్ట్ర ప్రభుత్వం భారత ప్రభుత్వం యీ మూటిలో ఏకదాని కైనాదరఖాస్తు పంపినటు ఋజువుచూపగల్గినప్పుడు అట్టివారికి 15—8—72 నుండి పెన్షను మంజూరు చేయవలసిందిగా ఈకమిటీవారు సిఫార్సు చేయుచున్నారు.

భారత ప్రభుత్వం స్వా. స. యోధుల పెన్షను నియమములను మొదట్లో ప్రకటించినవుడు ఆరు నెలలకు పైగా విచారణకాలములో సబ్ జైలులో వున్నప్పటికీ చివరకు శిక్షపడనిదే పెన్షను అర్హత లేదన్నారు. అందువలన అటువంటివా రనేకులు దరఖాస్తు చేసుకొనలేదు. కాని ప్రభుత్వంవారు 1974 ఆగస్టులో 6 నెలలకు పైగా సబ్ జైళ్ళలో వుండి చివరకు శిక్ష విధింపబడనివారు గూడా పెన్షను కర్హులని నిర్ణయించారు. అందువల్ల 6 నెలలకు పైగా సబ్ జైల్లోవున్న పలువురు స్వా. స. యోధులు తమకు అర్హత గల్గిన తరువాత (1974 ఆగస్టు) దరఖాస్తులు పంపియున్నారు. అట్టివారి విషయంలో కూడా 31.3.74 లోగా దరఖాస్తులు పంపలేదనీ, వారు పంపిన దరఖాస్తులకు కాలదోషము పట్టినదనీ నిరాకరించుట సబబు కాదు. అట్టివారి విషయంలో 31.3.74 ఆఖరితేదీ అను నియమము అసులుపరచరాదనీ వారి దరఖాస్తు లంగీకరించవలసిందనీ కమిటీ వారు భారత ప్రభుత్వానికి సిఫార్సు చేయుచున్నారు.

జ్యోతిర్మయి లలితకళా సమితి కార్యాలయం: విద్యామంత్రిచే ప్రారంభం

జనగామ, అక్టోబరు 19 : కోతిర్మయి లలితకళా సమితి కార్యాలయానికి విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ఇటీవలబంక్కడ ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేయబడిన కళాకారుల సమావేశానికి రాష్ట్ర సంగీత నాటక అకాడమీ సంయుక్త కార్యదర్శి శ్రీ బి. కృష్ణమాచార్య అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షులు శ్రీ రాగి నరసింహులు అధ్యక్షతను సాగతం చెప్పారు.

సమితి కార్యదర్శి శ్రీ బి. ఇంద్రసేనారెడ్డి (రాష్ట్ర సంగీత నాటక అకాడమీ సభ్యులు) ప్రసంగిస్తూ జనగామలో ఆరుబయట రంగస్థల నిర్మాణం కొరకు జరుగుతున్న కృషిని వివరించారు. స్థలం మంజూరు విషయంలోనూ, ఆర్థికంగానూ ప్రభుత్వం సహాయపడాలని విజ్ఞప్తి చేశారు.

సమితి సభ్యులు శ్రీ కావేరి గోపయ్య 20 సూత్రాల పథకంపై వ్రాసిన బుర్రకథ ప్రతిని విద్యామంత్రి తమ చేతి మీదుగా అకాడమీ సంయుక్త కార్యదర్శికి అందజేశారు.

రైళ్ల రాకపోకలు

హైదరాబాదు

	పోక	రాక
విజయవాడ పాసింజర్	06.15	22.05
పుర్లీ హైదరాబాద్ పాసింజరు	7.10	18.45
రాయచూర్ పాసింజర్	8.00	08.45
నాగపూర్ పాసింజర్	10.30	17.05
మద్రాసు ఎక్స్‌ప్రెస్	16.15	08.25
విజయవాడ పాసింజర్	17.15	10.15
పూనే పాసింజర్	18.50	19.50
గోదావరి ఎక్స్‌ప్రెస్	19.15	07.20
న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్	20.15	06.55
బాంబే ఎక్స్‌ప్రెస్	21.20	05.17
పుర్లీ హైదరాబాద్ పాసింజరు	23.00	11.40

సికింద్రాబాదు

బ్రాడ్‌గేజి	పోక	రాక
కృష్ణా ఎక్స్‌ప్రెస్	6.50	19.50
రాయచూర్ పాసింజర్	7.15	09.50
విజయవాడ పాసింజర్	7.25	20.20
జయంతి జనతా	9.10	12.05
నాగపూర్ పాసింజర్	11.25	15.45
నల్గొండ ఎక్స్.	14.05	12.50
మద్రాసు ఎక్స్‌ప్రెస్	17.00	07.30
పూనే పాసింజర్	17.35	21.30
విజయవాడ పాసింజరు	18.20	09.15
గోదావరి ఎక్స్‌ప్రెస్	19.45	06.30
బాంబే ఎక్స్‌ప్రెస్	20.40	06.05
న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్	21.05	05.45
పుర్లీ హైదరాబాద్ పా.	22.00	12.45

మీటరుగేజి	పోక	రాక
డ్రోణాచలం పాసింజర్	6.10	20.40
మున్మాడ్ పాసింజర్	6.20	21.25
మహబూబ్‌నగర్ పా.	8.50	18.10
నిజామాబాదు పాసిం	10.40	15.05
వెంకటాద్రిఎక్స్‌ప్రెస్	15.35	11,20
శాంత్వా పాసింజరు	15.50	11.25
కర్నూలుటవును పా.	16.00	10.20
మున్మాడ్ ఆజంతా ఎక్స్‌ప్రెస్	19.15	10.10
మున్మాడ్ పాసింజరు	21.40	04.15
బెంగుళూరు ఎక్స్.	22.10	05.20

కాచిగూడ

	పోక	రాక
మున్మాడ్ పాసింజర్	5.40	22.10
డ్రోణాచలం పాసింజర్	6.29	19.51
మహబూబ్‌నగర్ పాసింజరు	9.33	17.38
శాంత్వా పాసింజరు	15.10	12.05
వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	15.50	10.50
కర్నూలు టవును పాసింజరు	16.40	09.45
ఆజంతా ఎక్స్‌ప్రెస్	18.35	10.50
మున్మాడ్ పాసింజరు	20.55	04.55
బెంగుళూరు ఎక్స్.	22.38	04.40

శ్రీ వేంకటేశ్వరఎం.బి.బి.ఎస్. ఎంట్రెన్స్ పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, అక్టోబరు 21: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాంతంలో 1975—76 లో ఎం. బి. బి. ఎస్.మొదటి సంవత్సరంలో చేరడానికి ఈ క్రిందినెంబర్లు కల అభ్యర్థులు ఎన్నికయ్యారు :—

15001 04 05 06 07 09
10 14 19 20 21 24 25 29
33 38 39 43 46 48 50 53
59 64 66 73 78 85 88 98
108 12 17 19 20 21 24 37
48 51 66 74 78 86 89 200
03 06 08 14 15 23 26 29
33 38 51 67 79 300
19 23 25 47 58 66 83 84
400 07 10 64 80 507
78 84 95 97 607 08 12 22
23 36 38 43 57 60 64 68
85 91 710 20 26 17002
03 06 08 10 11 12 16 22
29 30 34 36 37 38 40 41
43 45 46 48 53 55 59 67
71 80 84 86 88 90 92 93
94 95 104 05 07 13 26
30 47 52 59 68 69 71 75
81 83 87 200 18 30 50
51 54 56 57 60 62 66 67
69 71 76 80 81 91 92 93
99 302 08 12 21 31 34
35 48 57 65 66 67 69 75
78 79 431 37 46 49 53
59 64 83 89 506 18 22
28 62 79 606 77 99 728
53 64 99 813 47 51 60
914 25 26.

గమనిక :—కర్నూలు, తిరుపతి వైద్యకళాశాలల నోటీసు బోర్డుల్లో కాలేజీ వారీగా ఎన్నికైన అభ్యర్థుల జాబితాలను చూసుకోవచ్చును.

బదరీ, కేదార్ దేవాలయాలు

రిషికేష్, అక్టోబరు 20: చలికాలం దృష్ట్యా హిమాలయాల్లోని బదరీనాథ్ దేవాలయ ద్వారాలు యీ సంవత్సరం నవంబర్ 20 న, కేదార్‌నాథ్ దేవాలయద్వారాలు నవంబర్ 5 వ మూసివేయబడతాయని అధికారిత్యా పత్రికలకు జారీచేయబడిన ఒక ప్రకటనను బట్టి తెలుస్తున్నది.

మార్కెట్ ధరలు

హైదరాబాద్

బంగారం-వెండి ధరలు

హైదరాబాదు, అక్టోబరు 21 :—

బంగారం తులం రూ.	618—00
వెండి 1 కిలోగ్రాం	1180—00
„ 10 గ్రాములు	12—00

బొంబాయి, కలకత్తాలలో

బొంబాయి, అక్టోబరు 21 :—

స్టాండర్డ్ బంగారం (రెడి) రూ.	549—00
వెండి (రెడి) రూ.	1200—00
కలకత్తా—వెండి (రెడి) రూ.	1180—00

బొంబాయి నూనెగింజల మార్కెట్

ఈ రోజు ఓపెనింగు ధరలు ఇట్లున్నాయి :

ఆముదం గింజలు	—
1976 (ఏప్రిల్)	151—25
ఆవిత గింజలు	—
1976 (ఏప్రిల్)	209—00

సాంగ్లి పసుపు మార్కెట్

సాంగ్లి, అక్టోబరు 20 : ఇక్కడి పసుపు మార్కెట్‌లో రేటు (100 కి.గ్రా.) ఇట్లున్నాయి :

స్పాట్	రు. 263—00
డిసెంబర్ హోపెనింగ్	రు. 272—00
అత్యధికం	రు. 272—25
అతి తక్కువ	రు. 268—25
క్లోజింగ్	రు. 268—50

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, అక్టోబరు 21: యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, యూనిట్ ధరలు అక్టోబరు 22న ఇట్లున్నాయి: అమ్మకం రూ. 10—45 కొనుగోలు 10—15.

ఆదోని మార్కెట్

ఆదోని, అక్టోబరు 20 :—

వేరుశనగపప్పు	రు. 65—00
నూనెపిట్టు	రు. 830—00

అంధ్రప్రదేశ్ హైకోర్టులో

హైదరాబాదు

S.A. No. 156 of 1974

కందాళ విజయమోహన్‌వగైరా—అప్పెలెంట్లు

ఎదిరి

కొడాలి చంద్రమ్మ వగైరా—రెస్పాండెంట్లు

8 వ రెస్పాండెంటు శ్రీ కందాళ వెంకటాచార్యులుగారికి, తండ్రి శ్రీ రంగాచార్యులుగారు, 11—60—42, పీజిల్లా సాహెబ్ వీధి, విజయవాడ—520 001.

పై అప్పీలులో 8వ రెస్పాండెంటు అయిన మీరు కోర్టువారి ఎదుట హాజరగుటకు యీ ప్రకటన ద్వారా తెలియజేయవలసిందిగా కోర్టువారి ఉత్తర్వు ప్రకారం యీ ప్రకటన చేయబడిన పది రోజులలోను మీరు కోర్టు వారి ఎదుట హాజరుకాకపోయిన ఎడల, ఈ అప్పీలు మీ పరోక్ష పక్షములో తీర్మానము కాగలదని తెలుసుకొనేది.

కోర్టు వారి ఉత్తర్వుతో

హైదరాబాద్ 12.10.75 | యం.ఎస్.నారాయణాచార్యులు అడ్వొకేటు,

కావలెను

ఎస్. సి. వి. ఎస్., కళాశాల
చిలకలూరిపేట, గుంటూరుజిల్లా.

ఇంగ్లీషు, ఎకనమిక్స్, కామర్సు, పాలిటిక్స్ లలో జూనియర్ లెక్చరర్ల ఉద్యోగాలకు దరఖాస్తులు కోరబడుచున్నవి. మొదటి లేక రెండవ తరగతిలో ఉత్తీర్ణులై కనీసం 50 శాతం మార్కులు పొందిన పోస్టు గ్రాడ్యుయేట్ల దరఖాస్తులేయవచ్చును. సర్టిఫికేట్లకు సంబంధించిన ట్రూ కాపీలతోబాటు దరఖాస్తులు ఈ క్రింది సంతకపుదారునికి 31 అక్టోబరు 1975 లోపు అందవలెను. దరఖాస్తు కాపీని జిల్లావిద్యాశాఖాధికారి, గుంటూరువారికి పంపా.

(సం.) గ్రంథి అప్పారావు,
సెక్రటరి & కరస్పాండెంట్.
చిలకలూరిపేట, తేది 18—10—75.

శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంఆఫీస్, అన్నవరం

వేలం నోటీసు

అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం అంబాసిడర్ కారు నెంబరు ADP1764 గంది 1970 సం. రం మోడల్. యింజన్ నెంబరు OEH12383 మరియు చాసిస్ నెంబరు 111—181244 గంది 31.10.75 తేదీన మధ్యాహ్నం 3 గంటలకు విజయవాడ "వన్నలత" ముఖద్వారము వద్ద బహిరంగ వేలములో విక్రయించబడును. వేలంలోపాల్గొనవారు పాల్గొనవచ్చును. వేలము పాట షరతులు దేవస్థానము ఆఫీసు పనిచేయు వేళలలోగాని లేక పాట సమయమునందుగాని తెలుసుకొనవచ్చును.

(సం.) కె. శేషారావు,
కార్య నిర్వాహణాధికారి.

ప్రకటన

వాయనా ! శీతారామిరెడ్డి నీవు యింటిదగ్గర మండి వెళ్లినాక 20 రోజులలో వచ్చెదనని కవరు వ్రాసినావు. మేము ఆ యిరువదిరోజులు దసరాకు వెళ్లినావని, వస్తానని ఎదురు చూచినాము. ఆ రోజులు అయిపోయిన తరువాత నీ తల్లి, భార్య అన్నం, నీళ్లు మానివేసినారు కాన నీవు యీ ప్రకటన చూచినవెంటనే రావలెను. లేక ఎక్కడైనవున్నావని తెలియచేసినచేసినను వచ్చి తీసికొని వెళ్తాము. ఇతని ఆచూకీ తెల్పిన వారికి రు. 116 లు బహుమతియివ్వగలము.

నీ తండ్రి, పుయ్యూరు కోటిరెడ్డి, నేత్రపాలు, నర్సాపురం తాలూకా, కృష్ణాజిల్లా.

శ్రీ హనుమాన్ వ్యాయామ్‌శాల ఎడ్యుకేషన్ సొసైటీ, సుల్తాన్ బజారు, హైదరాబాదు.

పై కేంద్రములో ఎస్. ఎస్. సి. పరీక్షకు కేంద్ర సాంఘిక సంక్షేమ విద్యా సభనము క్రింద బీద వయోజన స్త్రీలకు రెండు సంవత్సరముల కండెన్సుడు కోర్సు శిక్షణ ఉచితంగా ఇవ్వబడును. ఈ శిక్షణ పొందుటకు 6 నుండి 10వ తరగతి వరకు చదివిన స్త్రీలనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. వయస్సు 18 సంవత్సరములనుండి 30 సంవత్సరముల లోపు యుండవలెను. తల్లి, దండ్రుల పోషణ లేని వారికి, వితంతువులకు, భర్త వదిలిన బీదవారికి, ప్రాముఖ్య మివ్వబడును. దరఖాస్తులు ఆనరరీ, సెక్రటరి, శ్రీ హనుమాన్ వ్యాయామ్ శాల వారికి 28 అక్టోబరు లోపున చేరవలెను. 6 వ తేదీ నవంబరు ఉదయం 10 గంటలకు విద్యార్థినులు తమస్కూలు సర్టిఫికేటులతోను, అవి లేనివారు గ్రామాధికారులనుండి విద్యార్హతలు—వయస్సు— పుట్టిన తేదీలతో కూడిన సర్టిఫికేట్లుతోనూ పై స్థలములో జరుగు ఇంటర్వ్యూకు వ్రాతపరీక్షకు హాజరు కావలెను. రాసుపోను ఖర్చులు వారే భరించవలెను.

ఇట్లు, ఆనరరీ కార్యదర్శి.

దక్షిణ మధ్య రైల్వే

నోటీసు

భారత రాష్ట్రపతి తరపున భారత రైల్వేల చట్టము యొక్క 55 మరియు 56 సెక్షనుల క్రింద, అన్‌కనెక్టెడ్ గూడ్స్ అండ్ పార్సిల్స్ ఆఫీసు, సికిందరాబాదులోని నోటీసు బోర్డులో ప్రదర్శించిన జాబితా ప్రకారం ఎవరికీ చెందనటువంటి వస్తువులు మరియు పార్సిళ్ళ కార్యాలయంలో పడిఉన్న ఎవరూ తీసుకొనని, ఎవరికీ చెందని మరియు నష్టపోయిన అస్తి వస్తువులు 1975 అక్టోబరు 28 మరియు 29 తేదీలలో ఉదయం 10 గంటలకు బహిరంగ వేలము ద్వారా అమ్మబడును. వేలంవేసే వస్తువుల సరియైన వివరణ, న్యాయత లేక పరిమాణము నకు సంబంధించి యాజమాన్యానికి ఏవిధమైన బాధ్యత ఉండదు. ప్రకటించిన వస్తువుల వేలమును నిలుపుదల చేయవచ్చు. అమ్మకమునకు ఉద్దేశించిన వస్తువులను 1975 అక్టోబరు 27వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు, 2 నుంచి 5 గంటలవరకు పరీక్షించుకొనవచ్చును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు (క్లయిమ్స్)
సికిందరాబాదు.

PUB 326/75-76

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు : 'ఏ. ఆర్. ఐ.'

రాజేంద్రనగర్, హైదరాబాదు-500030.

బి.ఎస్‌సి. (అగ్రి), బి.వి.ఎస్‌సి, మరియు బి.ఎస్‌సి. (హోంసైన్సు) లకు ప్రవేశములు

1975—76 విద్యా సంవత్సరమునకు బి.ఎస్‌సి. (అగ్రి), బి. వి. ఎస్‌సి., మరియు బి. ఎస్‌సి., (హోంసైన్సు) కోర్సులలో ప్రవేశములకు ఎన్నికైన అభ్యర్థులకు వర్తమానములు రికార్డెడ్ డెలివరీ ద్వారా పంపబడినవి. పై కోర్సులకు ఎన్నికైన అభ్యర్థుల జాబితా రాజేంద్రనగర్ లోని యూనివర్శిటీ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలోని నోటీసు బోర్డులో ప్రకటించబడినది. కాంపస్ బయటనున్న బాలుర మరియు తిరుపతి కళాశాలలలో బి.ఎస్‌సి. (అగ్రి), మరియు బి. వి. ఎస్‌సి. లకు సంబంధించిన జాబితా, తేది 23—10—1975 న లేక అప్రాంతములో తెలుపబడును.

బి. ఎస్‌సి. (హోంసైన్స్) కు సంబంధించిన జాబితా కాలేజి ఆఫ్ హోంసైన్స్, హైదరాబాదులో ప్రకటించబడినది.

ఎస్. విఠల్‌రావు,
రిజిస్ట్రార్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ (ఆర్ అండ్ బి) శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. (ఆర్‌అండ్‌బి) వరంగల్ సర్కిల్, వరంగల్ వారి కార్యాలయం.

టెండరు నోటీసు No. 34/1975-76 — Date 6—10—1975

ఈ క్రింద వివరించిన పనులకు, రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండియు, మరియు సేరు గల ఫరముల నుండియూ, ఆయా పనులకు ఎదురుగా తెలిపిన తేదీలయందు మధ్యాహ్నము 3—30 గంటలవరకు సీలువేసిన టెండర్లను సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆర్ అండ్ బి, వరంగల్ సర్కిల్, హనుమకొండ వారికి దాఖలు చేసుకొనగోరబడుచున్నవి.

టెండర్లు అందుకొనబడిన దినమునందే సా : 4 గంటలకు (ఐ. ఎస్. టి) తెరువబడును. ఈ సమయము నందు టెండరర్లు అధికారము గల ప్రతినిధులు మాత్రము హాజరు అగుటకు అనుమతింప బడెదరు.

క్రమ సంఖ్య	పని	కంట్రాక్టు నమోదు	కనీస ధరావతు సొమ్ము	టెండరు డాక్యుమెంటు ధర	ఎన్నిక్యూటివ్ ఇంజనీరు, ఆర్ అండ్ బి డివిజన్ వివరము	పని పూర్తి గడువు	అమ్మకపు మొత్తాలు	టెండరు డాక్యుమెంటు అమ్మబడు తేదీలు	టెండరు డాక్యుమెంటు అందుకొనబడు మరియు తెరువబడు తేదీ	ఈ కాంట్రాక్టు పనికి దరఖాస్తు చేయుటకు అర్హత గల కంట్రాక్టర్ తరగతి
1	2	3	4	5	6	7	8	9	10	11
1	వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్—ఎల్లందు రోడ్డు యొక్క కి. మీ. 12/6—8 వద్ద ఆలిగేరు నదికి అడ్డముగా ఒక వంతెన నిర్మించుట.	—వి. వి.	రు. 20,000	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆర్ అండ్ బి డివిజన్ ఖమ్మం.	12 నెలలు	రు. 52—50	13—11—75	15—11—75 మరియు 17—11—75	21.11.75	3—వ తరగతి మరియు అపైన

టెండరు డాక్యుమెంటు మరియు స్పెసిఫికేషన్లను పైన తెలుపబడిన విధముగా ఏవనిదినములలోనైనను సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి., ఆర్.అండ్.బి., వరంగల్ సర్కిల్, వరంగల్, హనుమకొండ, వారి ఆఫీసు నుండి పొందవచ్చును.

గమనిక :— 1) టెండరు డాక్యుమెంటు ఖరీదు గవర్నమెంటు ఖజానాలో గాని లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మరియు దాని బ్రాంచీలో దేనియందైనా యీ క్రింది హెడ్ ఆఫ్ ఎక్కౌంటుకు చెల్లించవలెను.

Major Head: 882 Cash remittances and adjustments between officers rendering Accounts the same — Accountant General/Accounts officer.

Minor Head: Public works Remittances (I) in favour of Executive Engineer P.W.D. R & B Division mentioned in column 5 of the notice and the challan should accompany the application.

2. దరావతు సొమ్ము యీ క్రింది హెడ్ ఆఫ్ ఎక్కౌంటు నకు చెల్లించవలెను.

Major Head: 843 civil Deposits.

Minor Head: Revenue Deposits (I) K. Deposits and advances (b) Deposits not bearing interest. In favour of the Executive Engineer P. W. D. (R & B) Division mentioned in column 5 of the notice.

3. ఎ. డి. మరియు ఎస్. ఎస్. టి. క్రింద రన్నింగ్ ఎక్కౌంటుల్లు బిల్లులనుండి 7½% మినహాయించుకొనబడును.
4. టెండర్లు పోస్టు ద్వారా పంపబడవు, కాబటి షెడ్యూలు స్వయముగా తీసుకొనవలెను.
5. టెండరు షెడ్యూళ్ళ ఖరీదు తిరిగి చెల్లింపబడు మొత్తము ఏ పరిస్థితిలోను తిరిగి జమ ఇవ్వబడదు.
6. ఏ కారణములు తెలుపక టెండరును అంగీకరించు అధికారి ఏ టెండరునైనా, లేక అన్ని టెండర్లనైనా నిరాకరించు అధికారము కలిగియున్నారు.
7. టెండరర్లు తమ రేట్లను అక్షరములలోను మరియు అంకెలలోను తెలుపుకొనవలెను. మరియు వారు ఒక్కొక్క అంశమునకు మొత్తమునుకూడా తెలుపుకొనవలెను.
8. యీ పని పూర్తిచేయుటకు ముందుగా తగినట్టి యిన్‌కంటాక్సు అధికారులనుండి పొందిన ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్లను దాఖలు చేసుకొనవలెను.
9. రిజిస్ట్రేషన్ పరమములను దాఖలు చేయుచూ, దరఖాస్తు చేసినట్టి రిజిస్టర్డు కంట్రాక్టర్లకు మాత్రమే యీ పనులకు సంబంధించిన టెండరు డాక్యుమెంట్లు జారీ చేయబడును. (రిజిస్

రైతులను నిరాశపరచిన భారీ వర్షాలు: శ్రీ నరసప్ప వివరణ

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, అక్టోబరు 21: ఈసారి సంటలు పుష్కలంగా పండుతాయని రైతులంతా ఎదురు చూశారు. కాని భారీవర్షాలు కారణంగా చాలవరకు పంటలు పాడైపోయాయి. వర్షాలు లేక పంటలు పాడైపోయినదానికంటె ఇప్పటి సమస్య తీవ్రంగా వుంది అని రాయలసీమ ప్రజాళికి అభివృద్ధి సంచాలకులు శ్రీ కె. బి. నరసప్ప అన్నారు.

కర్నూలులో పరదముంపునకు సంబంధించి ప్రదేశంలో శ్రీ నరసప్ప పర్యటించారు. ఆయనతో జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ టి. జె. సోలమన్, సెలమ సూపరింటెండెంటు శ్రీ శ్రీనివాసరావు, శాసన మండలి సభ్యులు శ్రీ ఇ. మాదన్న, శ్రీయుతులు అబ్దుల్ రహిమాన్‌ఖాన్, ఎస్. శంకరయ్య, తదితర అధికార అనధికారులు ఈ ప్రాంతంలో పర్యటించారు.

హంద్రినది వల్లపు ప్రాంతాల్లో నివసిస్తున్నవారు సహకార సంఘంగా ఏర్పడి మెరక ప్రాంతాల్లో గృహాలను నిర్మించుకోవాలని ఆయన సూచించారు.

కర్నూలు జనరల్ ఆస్పత్రిని దర్శించి వార్డులపైకప్పులనుంచి వర్షంపడటం గమనించారు. ఆస్పత్రి అభివృద్ధి కోసం తక్షణ చర్యలు తీసుకోడానికి ప్రయత్నిస్తానని ఆయన హామీ యిచ్చారు.

నగలదొంగ అరెస్టు

జగ్గయ్యపేట, అక్టోబరు 21: సమీపంలో జగ్గయ్యపేట, అనుమంచి పల్లి, తుమ్మలగుంట గ్రామాలలో ఎవరిస్తున్న అని వారి నుండి నగలను తస్కరించిన మొత్తం ఎనుబది కేసులలో నిందితుడుగా అమనూరించ బడుతున్న హుజూర్‌నగర్ తాలూకా శివనాగుపురం గ్రామం హరిజన యువకుని లుటేరిని అరెస్టు చేసి, దగ్గరిలోని పాస్తులో సుమారు 3000లు నిలువనగల నగల సంచిని ఆధారముండి స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక పోలీసు ఎస్. ఐ. శ్రీ. జి. సూర్యనారాయణబాబు తెలియజేశారు.

ఒరిస్సాలో సంబల్‌పూర్ జిల్లాలోని చెప్పుపల్లి గ్రామపంచాయితి సమితికి జరిగిన గత ఎన్నికలలో అంతా సహిళలే ఎన్నిక అయ్యారు. వారందరూ సోటీలేకుండా ఎన్నిక కావడం మరో విశేషం. ప్రస్తుత అంతర్జాతీయ సహిళాభ్యుదయ సంవత్సరంలో ఇది ఒక విశేషంగా పరిగణించవచ్చు.

ఆయుధాల సరఫరాపై ఫ్రాన్సు నాయకులతో పాకిస్తాన్ ప్రధాని భుట్టో మంతనాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 21 (ఫ్రాన్సులో పర్యటిస్తున్న పాకిస్తాన్ ప్రధాని శ్రీ జుల్ఫీ. ఏ. భుట్టో, ఫ్రాన్సుప్రధాని శ్రీ జాక్వెస్‌చిరాక్ నిన్న పారిస్‌లో చర్చలు ప్రారంభించారు. ఈ చర్చలలో ఆయుధాల సరఫరా సమస్యలు చోటికొస్తాయని వస్తావనకు వచ్చినట్లు వాయిస్ ఆఫ్ అమెరికా తెలిపింది.

ఆయుధాల సరఫరా గురించి చర్చలు జరిగాయా అని ప్రశ్నించగా ఈ రెండుదేశాల మధ్య సంబంధాలు ఆయుధాలమీద ఆధారపడిన కావని శ్రీ భుట్టో ప్రత్యుత్తరమిచ్చినట్లు, ఈ రేడియో ప్రకటన తెలిపింది.

భుట్టో ఫ్రెంచి దినపత్రిక లేమాండీకి ఇచ్చిన ఇంటర్వ్యూ వివరాలను ప్రసారంచేస్తూ 1965లో పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాపై నిర్బంధం విధించని దేశం ఫ్రాన్సు ఒకటేనని భుట్టో అన్నట్లు ఈ రేడియో తెలిపింది.

ఫ్రాన్సు పాకిస్తాన్ ఆర్థిక, రాజకీయ, సైనిక, రంగాలలో పరస్పర సహకారాన్ని పెంపొందించుకోడానికి అంగీకరించాయని మొదటి వరస చర్చలు పూర్తయిన అనంతరం భుట్టో వెల్లడించారు.

అంతకుముందు భుట్టో పారిస్ వచ్చినప్పుడు విమానాశ్రయంలో ఫ్రెంచి ప్రధాని జాక్వెస్ చిరాక్ ఆయనకు స్వాగతం చెప్పారు. ఆ వెంటనే వారు మొదటివరుస చర్చలు జరిపారు.

ఫ్రాన్సు నించి ఆయుధాలు ఎక్కువగా కానే దేశాల్లో పాకిస్తాన్ ఒకటి. ఇంకా ఎక్కువ ఫ్రెంచి మిరాజ్ విమానాలను, ఇతర ఆధునిక ఆయుధాలను కొనుక్కోడానికి గాను పరపతి సమకూర్చవలసిందిగా పాకిస్తాన్ ఫ్రాన్సును అభ్యర్థిస్తోంది.

1973లో ఫ్రాన్సు 7 కోట్ల 20 లక్షల పౌండ్ల పరపతి సదుపాయాన్ని మంజూరు చేసింది. ఆ మేరకు పాకిస్తాన్ యుద్ధవిమానాలు చోదితాస్త్రాలు, ఇతర మారణాయుధాలను కొనుక్కుంది.

పాకిస్తాన్ ఇప్పుడు కొరియా నించి కొనుక్కున్న వింటేజ్ శాబర్ జెట్ విమానాల బదులు క్రొత్త మిరాజ్ విమానాలను సమకూర్చుకోదలచుకున్నది. ఈ విమానాలు కొనుక్కోవాలంటే విదేశీ ద్రవ్యం కావలసి వున్నది.

నగరవార్తలు

సంస్మరణ విన్యాసం

విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అధికారులు, సిబ్బంది సంస్మరణార్థం నేటి ఉదయం ఇక్కడ గోషామహల్ స్టేడియంలో పోలీసు సంస్మరణ విన్యాసం జరిగింది. రెండు నిముషాలు మౌనం పాటించారు. 1974 సెప్టెంబర్, 18 తేదీ నుండి, 1975 ఆగస్టు 31 వ తేదీ మధ్యకాలంలో విధి నిర్వహణలో మృతి చెందిన వారి సంస్మరణార్థం ఈ విన్యాసం జరిగింది. పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ కె. రామచంద్రారెడ్డి గౌరవవందనం స్వీకరించారు. సోరిస్ కమిషనర్ (శ్రీ పి. వి. జి. కృష్ణమాచార్యులు (ప్రభుతులు పోజరయ్యారు. సి. పి. పి. (రామమూర్తి విన్యాసానికి నాయకత్వం వహించారు.

వర్ణాంతర వివాహం

ఆంధ్రప్రదేశ్ కుల నిర్మూలన సంఘ ఆధ్వర్యంలో ఈ నెల 19 న స్థానిక కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో శ్రీ గోపీ కృష్ణకుమారి సరోజనల వర్ణాంతర వివాహం జరిగింది. వివాహసభకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు శ్రీ టి. వి. నారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ తల్లాప్రగడ ప్రకాశరావుడు బ్రహ్మ సమాజ విధిన వివాహ కార్యక్రమం జరిపించారు. ఆంధ్రప్రదేశ్ కుల నిర్మూలన సంఘాధ్యక్షులు శ్రీ జె. వీరస్వామి (ప్రభుతులు నూతన వధూవరులకు తమ శుభాకాంక్షలను, ఆశీస్సులను అందచేశారు. తొలుత డా. టి. కె. శ్రీనివాస్ ఆహూతులకు స్వాగతం చెప్పారు.

కవాడిగూడా హరిజన సేవా సంఘం

కవాడి గూడా హరిజన సేవా సంఘం ఇటీవల శ్రీ కె. బలవంత్ అధ్యక్షతన సమావేశమై ఈ (కింది వారితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. (శీయుతులు పి. భీమ్‌రావు (అధ్యక్షులు) కె. బలవంత్ డి. బాలరాజు (ఉపాధ్యక్షులు) సి. పి. లక్ష్మణ్ (కార్యదర్శి), పి. లింగం, కె. రాము నరసింహ, (సహాయ కార్యదర్శులు) ఇ. సత్యనారాయణ, ఎస్. రాంచందర్, (అర్గనైజింగ్ కార్యదర్శులు) కొమ్ము సాయన్న (కోశాధికారి) కుర్మ శంకర్ (సహాయ కోశాధికారి) ఎస్. వెల్లయ్య (సలహాదారు). మరో 22 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

ఒకే రోజున ఇద్దర్ని పరలోకానికి పంపిన 'ఎక్స్‌ప్రెస్'

పూనే, అక్టోబరు 21: ఒకే రైలుక్రింద వేరువేరుచోట్ల నడి వయస్సు వ్యక్తులు నిన్న దుర్మరణంపాలైనారు. మధ్యరైల్వే పూనే—బొంబాయి సెక్షన్‌లో ఈ ప్రమాదాలు జరిగాయి.

కర్జాపూర్—బొంబాయి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ క్రింద నడి 25 ఏళ్ల యువకుడు దౌహారాడ్ స్టేషన్‌వద్ద నిన్న ఉదయం ప్రాణాలు పోగొట్టుకున్నాడు. నడ్‌గాం స్టేషన్‌వద్ద 50 ఏళ్లవ్యక్తి అదే బండిక్రింద పడి మరణించాడు.

ఇది ఇలావుండగా 18వ తేదీ తెల్లవారుఝామున తూర్పు గోదావరిజిల్లా కడియం స్టేషన్ సమీపంలో ఒక పాసింజరుబండి ఢీకొని, ఒక స్పీడ్‌బోగీ పట్టాలుతప్పాయని హైదరాబాదులోని పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వర్తమానాన్ని బట్టి తెలుస్తోంది. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు, రైల్వే భద్రతాబలం కాన్‌స్టేబుల్ ఒకరు గాయపడ్డారు.

ఆ బండి డ్రయివరు మరో బండికి ఇచ్చిన సిగ్నల్‌ను చూపి తన బండికి అనుకుని పొరపాటు పడి బండిని బయలుదేరదీసినందువల్ల ఈ ప్రమాదం జరిగింది. ఎర్రదీపందాటగానే ఇంజను పట్టాలు తప్పింది. స్టీమర్ బోగీ కొంతవరకు దిగిపోయింది. మూడున్నరగంటల తరువాత బండి తిరిగి బయలుదేరింది.

అనంతపురంలో అగ్నిప్రమాదం: రు. 2లక్షలు నష్టం

అనంతపురం అక్టోబరు 21: ఈ పట్టణము బస్సుస్టాండువద్ద ఒక మందులషాపులో 18రాత్రినిప్పు అంటుకుంది. మందుల పాకెట్లు, రిబార్బులు వగైరా చాల వరకు కాలిపోయినట్లు కొన్ని మందులు చెడిపోయినట్లు, మొత్తము నష్టము దాదాపు రెండు లక్షలు రూపాయలుండవచ్చునని తెలిసినది. ఈ సంగతి తెలియగానే, అగ్నిమాపకదళమువారు రీజనల్ ఫైర్ ఆఫీసరు బి. కృష్ణమూర్తి, అసిస్టెంటు రీజినల్ ఆఫీసరు డి. ఎస్. రామచంద్రరావు, స్టేషను ఆఫీసరు బి. వీరయ్య అధ్వర్యాన వచ్చి పెక్కురి శ్రమపడి మంటలను ఆర్పివేశారు. పరుగు పొరుగునకు ఏమి హాని లేకుండా చేశారు. ప్రాణాపాయములేమి లేవు. ప్రమాదానికి కారణాన్ని పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారని తెలిసింది. (స్వ. వి.)

బావిలోపడి నలుగురు బాలికల దుర్మరణం

హాబ్లీ, అక్టోబరు 21: ఇక్కడికి 25 కిలోమీటర్ల దూరంలోని రామనకొప్ప అనే గ్రామంలో నలుగురు అక్కచెల్లెళ్లు చాలా ఆశ్చర్యకరమైన పరిస్థితిలో దుర్మరణంపాలైనారు.

ఈ నలుగురిలో పెద్దమ్మాయివయస్సు 10 ఏళ్లు, మిగిలి వాళ్లు 6, 4 సంవత్సరాల వారు. నాలుగో అమ్మాయి వయసు 11 నెలలు.

ఈ పిల్లలంతా తండ్రితో కలసి పొలానికి వెళ్ళారు. వీరిని బావిదగ్గర వున్న సంపు షెడ్డులో కూచోపెట్టి తండ్రి పొలంలో పనిచూసుకోడానికి వెళ్ళాడు. అతను తిరిగి వచ్చే సరికి నలుగురూ కనిపించలేదు కంగారుగా అటా ఇటా సరిసర ప్రాంతాలన్నీ వారికోసం గాలించాడు. చివరికి తర్వాత విసిగి వేసారి అతను బావిదగ్గరికి తిరిగి వచ్చాడు. అప్పుడు బావిలో తొంగిచూస్తే పిల్లలు అందులో పడినట్లు తెలిసింది.

నలుగురు పిల్లలూ బావిలో ఎలాపడిపోయారు అని తెలియలేదు. పోలీసులు ఈ కేసులో దర్యాప్తు సాగిస్తున్నారు.

హైదరాబాదు అక్టోబరు 21: మెదక్ జిల్లాపరిషత్తు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, మాజీ వర్క్స్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. బాపూరెడ్డి మధ్య తలెత్తిన పారిశ్రామిక వివాదాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదు లేబర్‌కోర్టు పరిష్కర్తత్వానికి నివేదించబడింది.

పెట్టిచాకిరీ రద్దుకు కర్నాటక ఆర్డినెన్సు

బెంగళూరు, అక్టోబరు 21: కర్నాటక ప్రభుత్వం పెట్టిచాకిరీ రద్దుచేస్తూ ఒక ఆర్డినెన్సు జారీచేసింది.

ఈ ఆర్డినెన్సు ప్రకారం పెట్టిచాకిరీ పద్ధతి, అందులోని కట్టుబాట్లన్నీ రద్దయ్యాయి. పెట్టిచాకిరీ బప్పందక్రింద రావల్సిన బాకీలంతా తీరిపోయినట్లు లెక్కింపబడుతుంది. బాకీ రాబట్టుకోవడానికి కోర్టులో కేసు నడుస్తూ వున్నట్లయితే అది రద్దయిపోతుంది.

జొన్న మొక్కజొన్న తినేవారికి మెదడు వ్యాధి

న్యూఢిల్లీ, అక్టోబరు 21: మెదడును దెబ్బతీసే పెల్లగ్రా అనే వ్యాధి ముఖ్యంగా జొన్న, మొక్కజొన్న తినేవారికి వస్తుందని హైదరాబాద్‌లోని పోషక పదార్థాల జాతీయ సంస్థ జరిపిన పరిశోధనల ఫలితంగా తేలింది.

మత్తుగా పడివుండటం నాడిగా వుండటం లేక మితంగా పిశాకుపడటం, అవేశపడటం మున్నగునవి ఈ వ్యాధి లక్షణాలు. ఈ వ్యాధి దేశంలోని పలుప్రాంతాలలో వుంది.

నికోటినిక్ ఆసిడ్‌తో చికిత్సచేయటం ద్వారా ఈ వ్యాధిని తక్షణం అరికట్టవచ్చు. జొన్న, మొక్కజొన్నలో ఎక్కువ పాలుగల అమినో ఆసిడ్ ట్రాసిన్ ఈ వ్యాధికి కారణం కావచ్చని అనుకుంటున్నారు.

శాసన సభ సభాపతి ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద, అక్టోబరు 21: ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభాపతి శ్రీ దశరథరామరెడ్డి అక్టోబరు 24 న హైదరాబాదునుండి బయల్దేరి ఢిల్లీకి వెళ్తారు. ఢిల్లీలో ఈనెల 25 నుండి నవంబరు 4 వ తేదీవరకు జరిగే కామన్వెల్త్ పార్లమెంటరీ మహాసభలో ఆయన పాల్గొంటారు. నవంబరు 4 న హైదరాబాదుకు తిరిగి వస్తారు.

అమృతాంజనం

తలనొప్పి, జలుబు, ఇతర బాధలను నిరపాయంగా చప్పున పోగొడుతుంది
జలుబులు, పళ్లనొప్పి, కంఠరాల నొప్పి, వెణుకులు, తలనొప్పి—చప్పున తగ్గాలంటే అమృతాంజనం వాడండి. బాధగా వున్నచోట అమృతాంజనం రాయండి. తక్షణం బాధ మాయమవుతుంది. అమృతాంజనం చిన్న సీసాలలోనూ, అదాచేసే పెద్ద సీసాలలోనూ, తక్కువ ధరకి లభించే చిన్న డబ్బాలలోనూకూడా దొరుకుతోంది.
అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది.
అమృతాంజన్ లిమిటెడ్
AM/7570

'ఒక సంవత్సరం గ్యారంటీ' మీకు ఎవరైనా ఇవ్వగలరు.
కాని 3000 మంది విక్రేతలు ఆదరించేది— టైమ్‌స్టార్ గ్యారంటీ!

టైమ్‌స్టార్
భారతదేశపు వాచ్‌లు
ఇండో-స్విస్ టైమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
12 ఉద్యోగ నగర్, ఎస్. వి. రోడ్,
సోకాగన్ (వెస్ట్), బొంబాయి-400 062
OBM/0952 Tai

జంటనగరాలలో సినిమాలు

తెలుగు:

భారతంలో ఒక అమ్మాయి	శాంతి, అంజలి
గాజుల కిష్టయ్య	దీపక్, కల్పన
వయసొచ్చిన పిల్ల	సాగర్, మనోహర్
పిచ్చోడి పెళ్లి	ప్రభాత్, పారడైజు
దేవుడే దిగివస్తే	బసంత్, చిత్రాణి
తీర్పు	సుదర్శన్ 35 ఎం.ఎం., రాజేశ్వర్
వైకుంఠపాళి	వెంకటేశ, అజంతా
ముత్యాలముగ్గు	సుదర్శన్ 70 ఎం.ఎం. అలంకార్
జేబుదొంగ	సంగం, సెలెక్టు
అన్నదమ్ముల అనుబంధం	నొబుల్, జగత్
మాయామాశ్చీంద్ర	అమర్
చీకటివెలుగులు	విజయలక్ష్మి
రక్తసంబంధాలు	రీగల్
కంచుకోట	బాలాజి, కమల్
బలిపీఠం	అపూర

హిందీ:

ఎజాన్	రాయల్, ఆశా, సంగీత్
ఏక్ మహల్ హో సప్నోంకా	నవరంగ్, ప్రశాంత్, మీరా, సుధా, శోభన
హిమాలయా సే పూంఛా	జమ్మూద్
షోలే	రామకృష్ణ 70 ఎం.ఎం, అల్కా, శామ్, నటరాజ
అమానుష్	విక్రాంతి
ధర్మాత్మ	సత్యా
కేర్ కేర్ మే	రహత్‌మహల్
జక్కీ	రామకృష్ణ 35 ఎం. ఎం.
పొంగా పండిట్	దిల్‌షాద్, అత, వినర్వా
కోరా కాగజ్	(ప్రీంలాండ్
నజరానా	పారెస్
అనార్కలి	స్కై లైన్
లీడర్	ఆశోక్
రాంపూర్ కా లక్ష్మణ్	శీష్‌మహల్

ఇంగ్లీషు

ది క్రేజీ బాయస్ ఆఫ్ ది గేమ్స్	శ్రీనివాస
మాన్ కాల్డ్ ఎమిన్	లిబర్టీ
కంపెనరోస్	ప్యాజా
మిడ్‌నైట్ కౌబాయ్	టిపో
ఫాంటాస్టిక్—3 సూపర్‌మెన్	లైట్‌హౌస్

ఉదయంసినిమాలు

తెలుగు:

విచిత్ర దాంపత్యం	సుధా
శ్రీకృష్ణావతారం —	పారడైజు
గీత—	స్కై లాన్
దక్షయజ్ఞం —	మీరా
ఆత్మగౌరవం —	వెంకటేశ
నిజం నిరూపిస్తా—	దీపక్
చిన్ననాటి స్నేహితులు —	శ్రీనివాస
రాము —	కమల్
అదృష్టవంతులు —	జగత్
శభాష్‌రాముడు —	శాంతి
జగర్ కిలాడీలు —	సంగం
అదృష్ట జాతకుడు —	కల్పనా
విచిత్రకుటుంబం —	సుదర్శన్ 70 ఎం.ఎం.
మంచిమనసులు —	సుదర్శన్ 35 ఎం. ఎం.
పెద్దకొడుకు —	రహత్ మహల్
మహాజలుడు —	బాలాజి, అంజలి
మిస్సమ్మ —	ప్రభాత్
సోదరాళి పెద్దన్నుకథ —	రీగల్

హిందీ:

భారత్ హోటల్ ఐపా	జమ్మూద్
అవిష్కార్ —	ప్రశాంత్
నగినా —	అశోక్
కబ్‌క్యోం అవుర్ కహా—	దిల్ షాద్
త్రిమూర్తి —	నవరంగ్
బనిదూద్ —	బసంత్
ముసీబత్ —	విక్రాంతి
అనోఖాప్యార్ —	శామ్
అందాజ్ —	పారెస్
అంఖో అంఖోమే —	లత
లాల్‌పత్తర్—	అజంతా

ఇంగ్లీషు

డిగ్స్ ఆఫ్ నవరోన్ —	సంగీత్

పళ్లకు శాశ్వితమైన ఆధారాన్నివ్వండి.



89% బడిపిల్లలకు చిగుళ్ల బాధవున్నట్టు తెలుస్తున్నది: బొంబాయి, కలకత్తా నగరాలలో బడిపిల్లలను వేర్వేరుగా పరీక్షించడం మూలంగా, వారిలో 89% పిల్లలకు చిగుళ్ల బాధవున్నట్టు తెలిసింది. బొంబాయిలో డా. జె. పి. గ్రీన్ 811 మంది బడిపిల్లలను పరీక్షించారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా తెలుస్తోంది. ఇదే విధంగా కలకత్తాలో 1424 మంది పిల్లలను పరీక్షించారు.

పిల్లవానికి, పళ్లు బ్రష్ చేసుకొనేటందుకూ, చిగుళ్లు మాలిష్ చేసుకొనేటందుకూ, ఫోర్‌హెన్స్ టూత్ పేస్టు ఉపయోగించడం నేర్పండి
పళ్లుమరియు చిగుళ్ల సంరక్షణకోసం ఫోర్‌హెన్స్ ప్రత్యేకంగా తయారుచేసారు.

మీ పిల్లవాని పాలపళ్ళు ఊడిపోవడానికి ముందుగానే, అతని పళ్ళు, చిగుళ్ల సంరక్షణకోసం, ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టు ఉపయోగించడం నేర్పండి. ప్రతిరాత్రి, ప్రతి ఉదయం ఫోర్‌హెన్స్‌తో పళ్లను సంరక్షించుకొనడం మూలంగా, అతనికి ఆరోగ్యకరమైన పళ్లు, దిట్టమైన చిగుళ్లు వూడుంపై లేస్తాయి.
తుత్తుందికరమూ, ఫోర్‌హెన్స్ టూత్ పేస్టులోగల ఒక ప్రత్యేకమైన "ఎస్ట్రింజెంట్" పదార్థము చిగుళ్లకు లాభదాయకమని. పిల్లవానిని క్రమబద్ధంగా దంత వైద్యుని దగ్గరకు తీసుకెళ్ళండి.
ఫోర్‌హెన్స్ కుటుంబమంతటికీ మంచిది.
ఉచితం! "పళ్లు, చిగుళ్ల సంరక్షణ" అనే పేరుగల పుస్తకం. దయచేసి పోస్టు ఖర్చుకోసం, 25 పైసల స్టాంపుతో ఈ క్రింది చిరునామాకు వ్రాయండి: ఫోర్‌హెన్స్ డెంటల్ అడ్వయిజరీ బ్యూరో—డిపార్ట్‌మెంట్—P-76 పోస్టు బేగ్ నెం. 11463, బొంబాయి 400 020. ఏ జవాలో కావాలో వ్రాయండి.

146F-183 TL

ఫోర్‌హెన్స్ దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు

అత్యంత సుందరమైన పెరల్ అనంతమైన ఆనందాన్నిస్తుంది

పెరల్ డిస్టిలరీ (ప్రై) లిమిటెడ్
పేరేచెర్ల, గుంటూరు-5

PEARL DISTILLERY P. LTD. GUNTUR-A.P.

★ ప్రథమ వార్షికోత్సవము ★

"డీలర్స్ డే" బుధవారం 22 అక్టోబర్ 1975

ఉత్సవములలో పాల్గొనవలసినదిగా మా డీలర్లను, శ్రేయోభిలాషులను సగౌరవముగా ఆహ్వానించుచున్నాము.

ఈ శుభసమయంలో ప్రజాసౌకర్యార్థం పెరల్ గార్డెన్స్, నాగార్జునసాగర్ రోడ్, పేరేచెర్లలో డా॥ ప్రసాదరెడ్డి స్మారక ప్రజావైద్యశాల ప్రారంభించుచున్నాము.

★

మీ అభిరుచికి తృప్తి నిచ్చి మీ అభిమానాన్ని చూరగొనే "జనతా ZNTA" బ్రాందీ, విస్కీ, రమ్ త్వరలో విడుదల చేయగలమని సగౌరవముగా ప్రకటిస్తున్నాము.

"మధుపానంలో మజా - మితిమీరితే వృథా
మితమైన పెరల్ పెగ్గు - ఇనుమడించు యవ్వనపు నిగ్గు"

PEARLS' PRESTIGIOUS PRODUCTS:
Favourite BRANDY
" WHISKY
TARGET RUM

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
సంజీవి ఎంటర్‌ప్రైజెస్,
4వ లైను, అరండల్‌పేట, గుంటూరు-2

అత్యంత సుందరమైన పెరల్ అనంతమైన ఆనందాన్నిస్తుంది

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Easheer Bagh, Hyderabad-29, Editor: S. Radhakrishna, Phones 36992, 35867.

గంటల పంచాంగం

శ్రీ రాక్షస సం. ఆశ్వయుజ బహుళ విదియ 1975 అక్టోబరు 22 బుధవారం బహుళ విదియ వ.2.24,భరణిప.10.12 వర్జ్యం రా. 11—11 ల 12—55కు 1975 అక్టోబరు 23 గురువారం బహుళ తదియ వ. 3—46, కృత్తిక వ. 12—11, వర్జ్యం తె. 5.13 ల.

ఆంధ్రపత్రిక

ఒరులే యువి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ పథముల కెల్లన్.
(మహాభారతము.)

శ్రీ రాక్షస సం. ఆశ్వయుజ బహుళ విదియ
బుధవారం

ఆయుధాల సరఫరా

రెండవ ప్రపంచ యుద్ధం ముగిసినది లగాయతూ కడచిన 30 ఏళ్లలో అమెరికా 136 దేశాలకు 10 వేల కోట్ల డాలర్ల విలువగల ఆయుధాలను సరఫరా చేసినట్లు 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక బయట పెట్టింది. ప్రపంచంలో మిగతా దేశాలన్నీ కలిపి విన్ని ఆయుధాలు సప్లయ్ చేశాయో, అన్ని ఆయుధాలను ఒక్క అమెరికాయే సప్లయ్‌చేసి అమెరికా 'ఆయుధాల రాజు'గా తయారైందని ఆ పత్రిక వ్యాఖ్యానించింది. అయితే తప్పకూడా ఈ విషయంలో ఏమీ తీసిపోదనే అనాలి. అమెరికా సప్లయ్ చేసినంత గాకపోయినా, అందులో కనీసం సగం మేరకైనా తమపై ఆధారపడిన దేశాలకు అయుధాలు ఇచ్చి వుంటుంది.

అమెరికా, రష్యాలు వీటితోపాటు ఫ్రాన్సు, బ్రిటన్, ఇటలీ, కెనడా, చైనాలు ఆయాదేశాలకు అమ్మిన, లేదా సహాయం పేరిట ఉచితంగా ఇచ్చిన ఆయుధాలవల్ల ఇంతమటుకు కలిగిన ఫలితాలు ఏటువంటివో, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలో ఎన్నిచోట్ల ఎన్నెన్ని స్థానిక సంఘర్షణలు చెలరేగాయో ఎన్నో లక్షలమంది హతులై ఎంత రక్తపాతం జరిగినదో అందరికీ తెలిసిన విషయమే. ఇండోచైనాలో లావోస్ కంబోడియాలలో తిరుగుబాట్లు ప్రభుత్వ పతనాల సంగతి అటుంచి, మూడు దశాబ్దాలపాటు వియత్నాంలో కొనసాగిన మారణ హోమం, పశ్చిమాసియాలో ఇప్పటికి మూడు తడవలు ప్రజ్వరిల్లిన యుద్ధ జ్వాలలు, ఇవన్నీ అగ్ర రాజ్యాల ఆయుధ సరఫరా ఫలితమే నని వేరే చెప్పనక్కరలేదు.

మరింత సన్నిహితంగా చూస్తే, పాకిస్తాను నాలుగు పర్యాయాలు భారత్‌పై దురాక్రమణ యుద్ధాలకు సాహసించడం అమెరికా ఆయుధ సహాయం చలవేనని ఇప్పటికింకా ఉపఖండంలో గూడూలు పరిస్థితుల పునరుద్ధరణకు పాకిస్తాను ఉన్ముఖం కాకపోవడానికికూడా ఇదే కారణమై వుంటుందని అనడంలో అతిశయోక్తి ఏమీ లేదు.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం, అమెరికా దానితోపాటు రష్యా, తమ ఆయుధోత్పత్తులను ఇతరత్రా మళ్లించడానికి ఆయా పాంతాలపై తమ ప్రాబల్యం, పలుకుబడి పెంచుకోవాలన్న ఆసక్తి కారణమైతే, యుద్ధకాలంలో వృద్ధి అయిన ఆయుధ కర్మాగారాలను యథాతథంగా వుంచి ఆయుధాల విక్రయంద్వారా ఆర్థిక వ్యవస్థను బలపరచుకోవాలన్న తాపత్రయం ఇంతకన్నా బలీయమైనదని చెప్పవచ్చు. వాటి స్వార్థప్రయోజనం సంగతి ఏమైనా, ఈ విధానం వల్ల ప్రపంచ దేశాలు ఎన్ని అనర్థాలకు గురి కావలసి వచ్చిందో స్పష్టంగా తెలుస్తూనే వుంది.

అగ్రరాజ్యాలైన అమెరికా. రష్యాలు ఇప్పుడు ఒకవైపు తమ సుధ్య సయోధ్య కుదుర్చుకోడానికి ప్రయత్నిస్తున్నాయని, స్థిరమైన శాంతిసాధనే తమధ్యేయమనికూడా చెబుతున్నాయి. మరోవైపు ఎప్పటిలాగే ఆయుధాల పంపిణీ కొనసాగిస్తూనే వున్నాయి. పరస్పర విరుద్ధమైన ఈ విధానం ద్వారా, అవి సాధించగలిగిందేమిటో తెలియదు. ప్రపంచంలో ఒకచోట శాంతి, మరోచోట సంఘర్షణ అన్నది ఎప్పుడూ పొసగదు. విరాయుధీకరణద్వారా సుస్థిరమైన శాంతి సాధించాలని ఎన్నో ఏళ్లుగా సమితిలో కృషిజరుగుతూ వుంది. అగ్ర రాజ్యాలనుకున్నవి ఆయుధ విసర్జనకు ఇప్పుడప్పుడే సిద్ధం కాలేకపోయినా, కనీసం ఆయుధాల పంపిణీ అయినా నిలిపివేయగలిగితే ప్రపంచానికి ఎంతో మేలు చేసినట్లవుతుంది.

కాన్సర్ నివారణ చికిత్స: అమెరికాలో భారత శాస్త్రజ్ఞుని పరిశోధన

2

యీ మందు తయారగుటకు సహకరించేవారు పైవిధంగా చెబుతుండగా యోగ్యతా ముద్ర చేయవలన ప్రభుత్వ అవుషధ పరిపాలనా శాఖాధికారులైన అమెరికన్ కాన్సర్ సొసైటీవారు నిష్పక్షింగా మాట్లాడే యూనివర్శిటీవారు. యీ క్రింది విధముగా అంటున్నారు.

వాషింగటన్‌లోని నేషనల్ కాన్సర్ సొసైటీవారు టెక్సాస్ యూనివర్సిటీ వారు యం. డి. అండర్సన్ హాస్పిటల్ వారు హాస్టన్‌లోని ట్యూమర్ ఇన్‌స్టిట్యూటువారు దీనిపై తొలిపరీక్ష జరిపి— "ప్రత్యేక నివారణౌషధము," చాలా ప్రోత్సాహకరమైనది. సూచనాత్మకము—అని అభిప్రాయపడిరి. కాని వారందరు ఇంకా పరీక్షలు జరిపితేగాని నిర్ధారణ చేయుటకు నిరాకరించారు. టెక్సాస్‌లోనే మెడికల్ సొసైటీ వారు, గవర్నర్ బ్రస్కో, మేయర్ కాక్రెల్, శాసన సభ్యులైన టవర్, మరియు బెంట్సన్ మొదలగు పెద్దలకు కూడా యీ పరిశోధనా కార్యక్రమమును గూర్చి తెలుపబడినది. ప్రభుత్వ అవుషధపరిపాలనాశాఖవారు ఈ మందుపై ప్రస్తుత పరీక్షలు తృప్తికరంగా ముగియగానే మానవులపై పరీక్షలు జరిపే స్థాయికై రావడానికి చాలా సహాయపడుతుందని అంటున్నారు. ప్రభుత్వము యీ మందును గూర్చి వివరించమని బ్లైథెట్ పొండేషనువారిని, నిష్పక్షిక పరిశోధనాలయాలను కోరారు. అమెరికన్ కాన్సర్ సొసైటీ యొక్క స్థానిక అధికారిణి శ్రీమతి ఫ్రాన్సిస్ లూయిస్ కొంచెం ముభావంగా "పొండేషను వారి వద్ద ఘనమైనదే అయివుండవచ్చును గాని మేము "అవును" "కాదు"—అని ఇంకా ఏమీ అనము." అన్నారు. బ్లైథెట్ పరిశోధనాలయంనుండి వీరికి ఎప్పటికప్పుడు సమాచారము అందజేస్తున్నారు. టెక్సాస్ మెడికల్ సొసైటీ సహాయ సంచాలకులైన శ్రీ టెన్నెల్‌గారు బ్లైథెట్ వారి పనిని గూర్చి ఎరుగుదుము. జాగ్రత్తగా పరిణామాలు చూస్తున్నాము. కాన్సర్ పెరుగుదల నరికట్టేందుకు ఉపయోగముగా ఏదైనా నీరు తీసుకురావచ్చు. అయితే యీ మందును గూర్చి మా సభ్యుల ప్రశ్నావళిని మాత్రమే మేము లక్ష్యముగా తీసుకున్నాము"అన్నారు. శాన్‌యాంటోనియోలోని ప్రముఖ కాన్సర్ వైద్యనిపుణులు డాక్టరు డోనాల్డ్ దబ్ల్యు. జీయిన్స్ వ్యాఖ్యానిస్తూ "ఇట్టి విషయములో నేను చాలా జాగ్రత్తగా ఉంటాను. వీరు జరుపుచున్న పని చాలా పెద్దదే కావచ్చు. బహుశః వీరు చేసిందంతా చెప్పకపోవచ్చు అయినా కాన్సర్ చికిత్స విషయములో నేను చాలా చాందసుడను" అన్నారు.

ఇట్లే ఇతర స్వతంత్ర పరిశోధకులు యీ రసాయనిక సంయోగాన్ని పరీక్షించి కాన్సర్ నిరోధకత్వము వుందిగాని ఇంకా పరిశోధనలు జరపవలన్నారు. ఈ పరీక్షలవలన రోగ నివారణ మోతాదు ఎంత అవసరమో ఎంత మోతాదువలన మరణం సంభవిస్తుందో, ఆ మోతాదుల పరిణామము ఏమిటో కనుగొన్నారు.

ప్రభుత్వ శాఖవారు ఒక పెద్ద జంతువుపై పరీక్షజేసి మందు ప్రభావవంతమనీ అనుశీలించాలన్నారు. దీనివలన దేహమందలి 21 కీలక స్థానములపైన దీని ప్రభావము తెలియగలదన్నారు. అకుంఠిత దీక్షతో నిర్విరామశ్రమల కోర్చి యీ రసాయనాన్ని ప్రజల కాన్సర్ నివారణకు సమర్పదగిన అవుషధాలలో ఒకటిగా ఇవ్వాలని శ్రీ డాక్టరు జె. రావు నూలుగారు కంకణబద్ధులై యున్నారు. డాక్టరు నూల జగదీశ భద్రరావు గార ఆంధ్రప్రదేశ్‌లో తూర్పు గోదావరి జిల్లా కోనసీమ అందు పుల్లేటి కుర్రు గ్రామములో జన్మించారు. అమలాపురంలోని శ్రీ కోనసీమా భావోజీ రామయ్య కళాశాలలోను, అనకాపల్లిలోని ఎ. ఎస్. ఎ. ఎస్. కళాశాలలోను చదివి ఆంధ్ర విశ్వవిద్యాలయములోను, చెంబాలు విశ్వవిద్యాలయములోను పట్టభద్రులై 1964 సంవత్సరములో అమెరికా వెళ్లారు. అచ్చటి కాలిఫోర్నియా యూనివర్శిటీలో మాస్టరు డిగ్రీని, టెక్సాస్ యూనివర్సిటీలో డాక్టరేటు డిగ్రీనను సంపాదించారు. ఆవుర్వేదీ రసాయన శాస్త్ర విద్యయందే వీరు ప్రత్యేకముగా శ్రద్ధ తీసుకొన్నారు. వీరి పరిశోధనలో వీరి సతీమణి కూడా సహకరిస్తున్నారు.

1972 సంవత్సరములో వీరు యూనివర్శిటీలో పదవీ విరమణ జరిపి పూర్తిగా యీ పరిశోధనకు అంకితమైనారు. 1974 లో ఈ సంస్థ పేరు బ్లైథెట్ రిసర్చిలేబరేటరీ. ఇది బ్లైథెట్ సెర్చిపౌండేషను యొక్క విభాగములు ఈ పౌండేషను కేవలము వైద్య పరిశోధనా సంస్థ. ధార్మికులు చందాలువేసి యీ సంస్థ నిర్వహణకు దోహదపడుచున్నారు. ఈ సంస్థకు శ్రీడాక్టరుజె.రావునూలుగారుప్రసిడెంటు.

ది 7—10—1975 న శ్రీ కోనసీమా దేవాంగ సంక్షేమ సంఘ కార్యనిర్వాహకవర్గము జగ్గన్నపేట గ్రామములో శ్రీ జాన నాగమల్లయ్యగారి అధ్యక్షతను సమావేశమై ప్రపంచ సర్వ మానవాళికి అత్యంత ప్రమాదకరమైన కాన్సర్ వ్యాధికి శాశ్వత నివారణా అవుషధాన్ని అన్వేషించి ఆ కృషిని కొనసాగించుచున్న శ్రీ డాక్టరు నూలు జగదీరభద్రరావుగారిని కొనియాడి అభినందన తీర్మానము జరిపిరి.

-పి. ఎస్. మూర్తి.

చిత్రవిచిత్రం

ఈ 3 గురి కలయిక ఫలితమే ఉదయ లక్ష్మి అవతరణ

ఆరోజు మనందరికీ మంచి రోజు. విజయదశమి పండుగ రోజు.

నెంబరు 33, బజార్లు రోడ్డులో ఒక కొత్త ఆఫీసు వెలిసినట్టు, పూజ జరుగుతున్నట్టు వార్త వచ్చింది.

నే నక్కడికి వెళ్లిన వేళ దర్శకుడు బాపయ్య, సంగీత దర్శకుడు మహాదేవన్, రచయిత జాన్సన్‌గార్లు వున్నారు. అప్పుడే వినాయక పూజను జరిపి, నిర్మాతలు తాండ్ర

సుబ్బారాయుడు, నన్నపనేని మోహన్‌దాస్, నన్నపనేని సుధాకర్‌గార్లు సాంకేతిక శాఖాధిపతులను మాలాలంకృతులను చేశారు.

డిశంబరు నుంచి షూటింగు ప్రారంభం కాగలదని, దర్శకుడు బాపయ్య చెప్పారు.

"పూర్వశి"ని రెండు సార్లు తనదిగా పొందిన శారద కథానాయకిగా నటిస్తున్న వర్ణ చిత్రాన్ని నిర్మిస్తున్న ఉదయలక్ష్మీ పిక్చర్స్‌కు విజయం చేకూర్చే బాధ్యతను బాపయ్య, మహాదేవన్, జాన్సన్ స్వీకరించారు.

కేరళ భాషలో అఖండ విజయాన్ని సాధించిన చిత్రం యొక్క ప్రతిరూపమే ఉదయలక్ష్మి పిక్చర్స్ వారి తొలి ప్రయత్నం.

"క్షేత్రయ్య"కు సి. ఎస్. రావ్ దర్శకుడు

అంజలీ పిక్చర్స్ కంబైన్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న "మహాకవి క్షేత్రయ్య" చిత్రానికి సి.యస్. రావు దర్శకుడుగా పదవీ స్వీకారంచేసి, అక్టోబరు 18 న బెంగుళూరు చామండేశ్వరికి షూటింగు నిమిత్తం వెళ్ళారు.

ఎవరు "క్షేత్రయ్య"ను పూర్తి చెయ్యగలరు అనెడిది సందిగ్ధంలో పడిన సమయాన, విద్యాధికుడు, అనుభవజ్ఞుడు అయిన సి. ఎస్. రావుగారికి ఆ బాధ్యత అప్పగించడం ఎంతేని సమంజసం అనిపించింది.

స్వర్గీయ సి. పుల్లయ్యగారి కుమారుడు శ్రీ సి. ఎస్. రావు తండ్రిని మించిన తనయుడు అని నిరూపించగల సందర్భం మరొక సారి "క్షేత్రయ్య" ద్వారా లభించింది.

--శ్రీనివాస్.

టెక్స్‌టైల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 6 ఉత్పత్తి కేంద్రాలు

(స్వకీయ విలేఖరి)

తిరుమల, అక్టోబరు 21: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నెలకొల్పిన టెక్స్‌టైల్ కార్పొరేషన్ ఆధ్వర్యాన రాష్ట్రంలో ఆరు చేనేత ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నట్లు అధికార వార్తల ద్వారా తెలుస్తున్నది

చిత్తూరు జిల్లా పుత్తూరులోను, నెల్లూరు జిల్లా కోవూరులోను, ప్రకాశంజిల్లా వేటపాలెంలోను, శ్రీకాకుళంజిల్లా రాజాంలోను కరీంనగర్ జిల్లా పెద్దపల్లిలోను, హైదరాబాదు జిల్లా కారవాన్‌లోను ఈ కేంద్రాలు స్థాపిస్తున్నారు.

ఒక కేంద్రానికి వెయ్యి మగ్గాలను కేటాయిస్తారు. ఈ కేంద్రాలకు నియోగింపబడిన నేత పనివారికి కావలసిన నూలు మొదలైన సదుపాయాలు కల్పిస్తారు.

చేనేత పనివారికి ఎల్లకాలం పనివుండేలాగున, వారికి కనీసపు జీతం నిర్ణయిస్తూ, యజమానుల ఒత్తిడినుంచి వారిని దూరం చెయ్యడం కోసం ముఖ్యంగా ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిసింది.

ఈ కేంద్రాలలో ముఖ్యంగా మద్రాసు బ్లీచింగ్ లుంగీలవంటి ఎగువది వస్త్రాలను ఉత్పత్తి చేస్తారు.

సోవియట్ రష్యా వెయిట్ లిఫ్టింగ్ టీము రాక

హైదరాబాదు, అక్టోబరు 21: సోవియట్ రష్యా వెయిట్‌లిఫ్టింగు టీము నేడు ఇక్కడికి వచ్చింది. 22 సాయంత్రం 5 గంటలకు లాల్‌బహదూర్ స్టేడియంలోని ఇండోర్ స్టేడియంలో ఆ టీముకూ భారత టీముకూ పోటీ జరుగుతుంది.

రష్యా టీములో కోచితోసహా 7 గురు వున్నారు. భారతటీము: ఎ. నవీన్. అర్జర్ డినూజా, టి. అరుల్, ఎస్. బాలకృష్ణన్, కె. బాలకృష్ణన్, ఎల్. జీవానందం, ఆర్. ఆర్. కుమార్, జె. డి. తెలాంగ్ (మేనేజరు -కోచి), ఆర్. ఎం. కృష్ణన్ (అసిస్టెంటు మేనేజరు—కోచి).

ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ కలిసి ఈ పోటీలను నిర్వహిస్తున్నాయి.

విశాఖలో అధిక వర్షాలు: వేరుసెనగపంట నష్టం

విశాఖపట్టణం, అక్టోబరు 21: అక్టోబరు మొదటి రెండు వారాల్లోను విశాఖపట్టణంజిల్లాలో 950 మిల్లిమీటర్ల వర్షం రికార్డయింది. ఈ అధికవర్షాలవల్ల ఒకటిన్నర లక్షల రూపాయల విలువచేసే వేరుసెనగపంట నష్టమైనట్టు అధికార వార్తలద్వారా తెలుస్తున్నది.

ఎకరానికి 400 కిలోల పంట నివ్వవలసిన వేరుసెనగ అధిక వర్షాలు కారణంగా 200 కిలోల పంటను మాత్రమే ఇస్తుందని అంచనా.

చోడవరం, అనకాపల్లి, యలమంచిలి తాలూకాల్లో అధికవర్షాలవల్ల మొత్తం రెండువేల ఎకరాల వరిపంట దెబ్బతినిపోయిందని, మొత్తంమీద వరిపంటకు ఆ స్థాయి నష్టం వాటిల్లలేదని తెలుస్తున్నది.

పెన్నానదికి వరదలు

64 పూరిగుడిసెల మునక

కడప, అక్టోబరు 21: పెన్నా నది పొంగి ఆ జలప్రవాహానికి పెన్నూరు ప్రాంతంలో 64 పూరిగుడిసెలు కూలిపోయినట్టుగా అధికార వార్త అవల్ల తెలుస్తున్నది. కాని, ప్రాణనష్టం ఏమీ జరగలేదు.

ఇక్కడి సమావేశంలో వున్న మాచుపల్లి హరిజనవాడనుకూడా వరద వెల్లువ చుట్టుముట్టింది. కాని ఆస్థినష్టంగాని ప్రాణనష్టంగాని వాటిల్లలేదు.

ఏడువైళ్ల దూరంలోవున్న గండివద్ద పురపాలకసంఘం పంప్‌హౌస్ నీటిమయం కావడంవల్ల కడపకు కనీసపు సరఫరా మాత్రమే జరుగుతున్నది. నీటియనంతవెంటనే పూర్తిగా సప్లయి చెయ్యడానికి కృషి జరుగుతున్నట్టు పురపాలక సంఘం కమిషనర్ శ్రీ రమణారెడ్డి చెప్పారు.

పాత కడప చెరువు నీటిమట్టం కూడా పెరుగుతున్నది. వల్లపు ప్రాంతంలో నివసిస్తున్నవారు వెంటనే ఖాళీచెయ్యాలని రెవిన్యూ, పోలీసు అధికారులు ప్రజలను హెచ్చరించారు.

కర్ణాటక పి. సి. సి. అధ్యక్షునిపై సంతకాల ఉద్యమం తీరు

బెంగుళూరు, అక్టోబరు 21: కర్ణాటక తీసుకురాబడినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. కార్యనిర్వాహకుడిపై అందులో మన పి. సి. సి. అధ్యక్షుడికి వ్యతిరేకంగా సంతకాలు సేకరించడం క్రమశిక్షణారాహిత్యం క్రిందకు వస్తుందని, ఇది పాలనపక్షం నైతిక దారుఢ్యాన్ని తగ్గిస్తుందని అధిష్టాన వర్గానికి తెల్పబడింది.

సంతకాల ఉద్యమంలో అధ్యక్షుడిపై చేయబడిన ఆరోపణలను గురించి దర్యాప్తు చేయడానికి ఒక వ్యక్తిని నియమించవలసిందిగా ఇటీవ కాంగ్రెసు సంస్థ అధిష్టానవర్గానికి విజ్ఞప్తి చేసింది.

మంత్రివర్గీయులు శ్రీ పాటిల్‌కు వ్యతిరేకంగా రెండువందల పైచిలుకు సంతకాలను సేకరించినట్లు చెబుతున్నారు కాని, కాంగ్రెసు అధ్యక్షుడికి ఆ పత్రాన్ని సమర్పించడమా, మానడమా అని వారిప్పుడు ఆలోచనలో పడ్డారు.

ఇదిలావుండగా శ్రీ పాటిల్ సంతకాల ఉద్యమానికి ఏమాత్రం భయపడకుండా రాష్ట్రంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు.

ఇద్దరు ఎ. ఐ. సి. సి. పరిశీలకులు శ్రీ నటరాజన్, శ్రీ గిరి ఇక్కడకు వచ్చారు. వారు పరిస్థితిని పరిశీలించి అధిష్టాన వర్గానికి తమ నివేదికను సమర్పించనున్నారు.

శ్రీ పాటిల్ ఇప్పుడు సమాజ వికాస సంఘాలను కలుపుకుని ఆర్థిక కార్యక్రమాల అమలులో వాటి భూమికను మెరుగుపరచడానికి కృషి చేస్తున్నారు. ఈనమావేశాలలో, విద్యార్థుల సంఘ సమావేశంలో ప్రసంగించడానికి శ్రీ రఘునాథరెడ్డి, శ్రీమతి మరకతం చంద్రశేఖర్‌వంటి అధిష్టాన వర్గానికి చెందిన ప్రముఖ నాయకులు ఆహ్వానింపబడ్డారు.

(స్వ. వి.)

చైనా ఉపప్రధానితో డా. కీసింజర్ చర్చలు

పెకింగ్, అక్టోబర్ 21: అమెరికా విదేశాంగమంత్రి డా. కీసింజర్ నిన్న చైనా ప్రథమ ఉపప్రధాని టెంగ్ సియావో—పెంగ్‌తో నాలుగు గంటలసేపు మంతనాలు జరిపారు.

ఉదయపు చర్చలు అంతర్జాతీయ వ్యవహారంపై జరిగాయనీ, మంతనాలు సుద్భావ వాతావరణంగా, అరమరికలు లేకుండా సాగాయనీ అమెరికన్ వర్గాలు వెల్లడించాయి.

మధ్యాహ్నపు చర్చలను గురించి అమెరికన్ వర్గాలుకానీ, చైనా వర్గాలుకాని ఏమీ వెల్లడించలేదు.

మత్స్యశాఖమంత్రి పర్యటన

హైదరాబాదు, అక్టోబరు 21: మత్స్యశాఖమంత్రి శ్రీ డి. మునుస్వామి 23న కాకినాడ వెడతారు. మరుసటిరోజు యానాం, కాకినాడలో పడవల నిర్మాణ స్థలాన్ని దర్శిస్తారు. 25 ఉదయం రాజధానికి తిరిగి వస్తారు.

మాఊరినమస్య

దేవ సమస్య

(10 రు. బహుమతి పొందిన లేఖ)

మాఊరికి వాహనాలువెళ్లలేవు. నడిచి తీరాలి.

కె. కె. నాగమునీంద్ర, కేర్ కడలి మహాలక్ష్మమ్మ, దేవ, వయా ఆచంట, నర్సాపూర్ తాలూకా (ప. గో.).

లింగపల్లి కొరత

సరయిన మరుగు దొడ్లు లేక మా గ్రామం మహిళలు బాధపడుతున్నారు.

వి. శవురిరెడ్డి, కేర్ వి. దస్తగిరి, టీచరు, లింగంపల్లి పోస్టు, ఆలూరు తాలూకా, (కర్నూలు).

మాచవరం సమస్య

మా గ్రామం పశువులు నీళ్లకాలువకి సవటా లేకపోవటం వలన ఉబ్బలపడుతున్నాయి.

వై. శ్రీనివాసరావు, మాచవరం పోస్టు, బాపట్ల తాలూకా, (గుంటూరు)

అన్నారం కొరత

ఇక్కడ 3000మంది జనం ఉన్నారు. రోడ్ వసతిలేదు. నానాకాలంలో ప్రయాణాలకి ఇబ్బందిగా ఉంటుంది.

బి. తాతారావు, కన్నయ్య కుమారుడు, అన్నారం, మణుగూరు, వయా భద్రాచలం (ఖమ్మం).

సీట్లు పెంచాలి

ఆర్యా! 1974వ సం.ము యింటర్మీడియట్ కంపార్టుమెంటులో ఒక పరీక్ష, రెండు పరీక్షలు వ్రాసి ఉత్తీర్ణులయినవారలో వారికి ఏమాత్రము ప్రాత్రహము యివ్వలేదు. అయితే ఆ విద్యార్థులకు ఆ పరీక్ష వ్రాసే అవకాశం ఎందుకిన్నారి.? వారు ఉత్తీర్ణులయినందున లాభమేమిటి? వారి విద్యారంగ భవిష్యత్తు పతనమేనా? కావున వెంటనే వ్యవధి దాటకముందే కాలేజీలలో సీట్లను పెంచి విద్యార్థులకు విద్యావకాశము ప్రభుత్వము వారు యివ్వగలరని ఆశిస్తున్నాను.

సుగ్గల రామమూర్తి, కామేపల్లి, ఇల్లందు తాలూకా, ఖ. జి.

రోడ్డు దుస్థితి

ఆర్యా! గోషామహల్ రోడ్డు చాలా దుస్థితిలో ఉన్నది. ఈ రోడ్డు నుండి చాలా లారీలు పోవును. మరియు రోడ్డు అంతా రాళ్ళతో, గంతలతో ఉన్నది. దీని వలన వాహనాలవారికి, సైకిళ్ళవారికి, రిక్షాలవారికి ఎంతో కష్టముగా నున్నది.

ముఖ్య విషయమేమనగా ఈ రోడ్డు మోజంజాహి మార్కెటును కలుపును. కాని ఈ రోడు వెడల్పు 8 గజములు ఉండవచ్చు. కాని ఇరువైపుల లారీలు నిలిచి ఉండును. ఇక మిగిలేది అయిదు గజములు ఉంటే అందులో నుండి లారీలు రిక్షాలు, సైకిళ్ళు నడిచే వారు వారందరికి కష్టముగా ఉన్నది.

ఇక్కడ నిలువరాదు అని బోర్డు వున్న పోలీసులు తగిన చర్య తీసుకోనడము లేదు.

వి. కరుణాకర్, 14—3—103 గోషామహల్, హైదరాబాద్—12.

మా సమస్య

మహాశయా! మా వూరి సమస్య అనే శీర్షికలో "మా గ్రామంలో గ్రంథాలయం లేదు"అనే లేఖలు వారానికోసారైనా ప్రచురింప బడుచున్నాయి. ఇలాటి ఉత్తరాలకు మీరు బహుమతి యిచ్చిన సందర్భాలు కూడా లేక పోలేదు. గ్రంథాలయాలు కావాలనుకునేవా రున్నందుకు చాలా సంతోషం. కాని గ్రంథాలయాలు కావాలనుకునే వారికి మా సమస్యను కూడా వారి దృష్టికి తీసుకు రావడం మంచిదని భావిస్తున్నాను.

జిల్లా గ్రంథాలయ సంస్థకు తగిన ఆర్థిక వనరులున్నప్పుడు ఇదువేల జనాభాకు మించిన గ్రామాలలో ఉచిత భవనం లభించినప్పుడు గ్రంథాలయాలను ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తుంది. అంత తక్కువ జనాభాగల గ్రామాలలో ప్రజలే ముందుకు వచ్చి గ్రంథాలయాలను స్థాపించుకుంటే, జిల్లా గ్రంథాలయ సంస్థగాని, ప్రభుత్వంగాని కొంత డబ్బు గ్రాంటు యిచ్చి వాటిని ప్రోత్సహించడానికి వీలుగా వుంటుంది. ఇది చిన్న గ్రామాల ప్రజలు చేయ దగిన కర్తవ్యం.

నై. వెంకటరెడ్డి, చైర్‌మెన్, జిల్లా గ్రంథాలయ సంస్థ, గుంటూరు.

జహీరాబాదు బడులు

ఆర్యా! జహీరాబాద్‌లో నాలుగు ప్రాథమిక బడులు ఉన్నాయి. వీటి పక్రమ నిర్వహణకి కొన్ని అడ్డంకులు ఉన్నాయి. వీటిని తొలగించాలని అధికారులకి మనవి చేసుకుంటున్నాను.

గంటాజి అంజయ్యగుప్త, బట్టల దుకాణం, జహీరాబాదు, మె. జి.

ఇంజెక్షన్ జాగ్రత్తలు

ఆర్యా! ఇంజక్షన్‌లు ఇచ్చే వారు కొందరు సూది ద్వారా రోగాలు అంటుకుండా తగిన జాగ్రత్తలు తీసుకొనటం లేదని ఇక్కడ అసుపత్రిలో జరిగినది చూచిన తరువాత అనిపిస్తోంది.

దోనవల్లి కృష్ణార్జునరావు, పాటిమీద, గుడివాడ.

తుని అవసరం

ఆర్యా! తునికి సీనియర్ కాలేజీ ఎంతయినా అవసరము. డిగ్రీకోర్సు చదవాలంటే అటు 40 మైళ్ళు కాకినాడగాని యిటు 40 మైళ్ళు అనకాపల్లిగాని వెళ్ళాలి.

విస్సాప్రగడ రాజేశ్వరరావు, మంగరం. విశాఖజిల్లా.

మద్య విక్రయం

ఆర్యా! విజయవాట పట్టణములో అక్టోబరు నుంచి మద్య వ్యాపారస్థులకు విక్రయ శాలలు ప్రభుత్వమువారి అనుమతితో నెలకొల్పుటకు సిద్ధమవుతున్నట్లు తెలియుచున్నది. గత సంవత్సరము (1974—75)లో ఈ విక్రయ శాలలవలన సామాన్య ప్రజలు చాలా ఇబ్బంది పడినారు.

ఈ విక్రయ శాలలు మారు మూల ప్రాంతముల యందు యుండక నివాసగృహములమధ్య యుండుట వలన అటు గృహిణులు విద్యాశాలలు మధ్య యుండుట వలన అటు విద్యార్థులకు, ఆసుపత్రులు ప్రక్కనే ఈవిక్రయ శాలలు నెలకొల్పుట వలన అటు రోగులకు కల్గిన యిబ్బందులు వర్ణనాతీతం. పలుసార్లు యువజన కాంగ్రెసు కార్యకర్తలు ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్ళడమైనది. కాని ప్రయోజనం శూన్యం.

రాత్రి 11 గంటల పిదప మద్య విక్రయము చెయ్యటంవేరము, ఎక్కువగా ఈ రాత్రుళ్ళ సమయము నందే ఈ విక్రయశాలలు సంఘ వ్యతిరేక శక్తులకు నిలయము అవు చున్నవి. సామాన్య గృహిణిగాని, సామాన్య ప్రజలు గాని ఈ విక్రయ శాల నీద నుంచి రాత్రుళ్ళు ఇండ్లకు పోవటము చాలా దుర్భరముగా యున్నది.

కాబట్టి ప్రభుత్వమువారు ప్రజా క్షేమం దృష్ట్యా రాత్రుళ్ళు 10 గంటల నుండి ఈ విక్రయాన్ని ఆపించి, ఈ శాలలను మూయించవలయును.

సంఘ ప్రజలకు ఇబ్బంది లేనిచోట్ల ఈ విక్రయశాలలు నెలకొల్పుటకు ప్రభుత్వమువారు అనుమతించి, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడవలయునని యువజన కాంగ్రెసు ప్రభుత్వము వారిని కోరుచున్నాము.

వి. కె. అన్నారి, అధ్యక్షులు, విజయవాడ ముస్లిం యువ కాంగ్రెసు, కమిటీ, జానీవీధి, అరండల్‌పేట, విజయవాడ—2.

తిరువూరు షెల్టరు

ఆర్యా! తిరువూరులో బస్ షెల్టర్ కట్టాలని ఆంధ్రపత్రిక లేఖల శీర్షిక ద్వారా శ్రీ కె. నాగరంగారావుగారు సూచించారు.

తిరువూరులో అన్ని సౌకర్యాలు కల 20X30 అడుగుల షెల్టరు ఒకటి ఉంది. మరొక దానిని కట్టే ఉద్దేశం ప్రస్తుతానికి లేదు.

పి. వై. దీనకుమార్, ప్ర. సం. అ., ఎ. పి. ఎస్. ఆర్. టి. సి., జె. మే. కార్యాలయం, ముషీరాబాదు, హైదరాబాదు.

ముంగండవద్ద బస్టాపు

ఆర్యా! ఇటీవల ఆంధ్రపత్రిక లేఖల శీర్షిక ద్వారా శ్రీ ఎర్రాప్రగడ కృష్ణమూర్తి ముంగండవద్ద ప్రయాణికులు కోరితే బస్సు ఆగే ఏర్పాటు (రిక్వెస్ట్ స్టాప్) చెయ్యాలని కోరారు.

సభినేటిపల్లి—విశాఖపట్టం బస్సుకి పయివిధంగా (రిక్వెస్ట్ స్టాప్) ఏర్పాటు చెయ్యబడుతోందని తెలుపుతున్నాము.

పి.వై. దీనకుమార్, (ప్రజాసంబంధాధికారి, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి., జె. మే. కార్యాలయం, ముషీరాబాదు, హైదరాబాదు.

పలాసలో అగ్నిమాపక కేంద్రం

ఆర్యా! పలాస సబ్ తాలూకా చుట్టుప్రక్కల చిన్న చిన్న గ్రామాలకు కూడలి స్థలం. ఈ గ్రామములోని ఎక్కడైనా అగ్నిప్రమాదం సంభవిస్తే ఇప్పటికు వచ్చి ఏ సోంపేట అగ్నిమాపక దళంవారికో లేక మరొక పూరికో ఫోన్ చేయవలసినదే గాని ఈ ఫోన్ అంది ఆ అగ్నిమాపక దళంవారు వచ్చే సరికి ఈ గ్రామాలు అగ్నికి ఆహుతి అయిపోవుచున్నది. కనుక ప్రభుత్వమువారు దయ తలచి పలాసాలోగాని, కాశీబుగ్గలోగాని ఒక అగ్నిమాపక దళం ఏర్పాటు చెయ్యాలి.

డి. మల్లేశ్వర్రావు, డి. అప్పలస్వామి కుమారుడు. పలాస. శ్రీకాకుళం (జిల్లా).

ఆంధ్రా యూనివర్సిటీ పాలకవర్గానికి విజ్ఞప్తి

అయ్యా! గత కొంది సంవత్సరాలుగా ఆంధ్రాయూనివర

వైద్యం

కుష్ఠు వ్యాధి నివారింపబడును.
బి.వి. కే. విజయరత్నం,
షాన్‌హౌస్, ప్రకాశంనగర్,
రాజమండ్రి—3, ఆంధ్రప్రదేశ్.

అమ్మబడును

అన్ని రకములైన మరియు పైపులో మర్కుపోవు, ప్రింటింగ్ ప్రెస్, పిండి మిల్లు యంత్రములు లభించును. వెంటనే సరఫరా అవ్వబడును. వాయిగా కొనుగోలు పద్ధతి కూడ గలదు. MODI, 28/E, Post Office Street, Madras-1

సిండికేట్ బ్యాంకు — నంద్యాల బ్రాంచి నోటీసు

ఈ క్రింద వివరించిన వ్యక్తి యీ బ్యాంకునుండి తమ నగలను తాకట్టుపెట్టి అప్పు తీసుకుని వాని సక్రాంలో విడిపించుకొనలేక పోయిరి. మరియు వారికి యీవిషయమై పలు మార్లు డిమాండు పంపినప్పటికీ, వారు బాకీలు తీర్చకపోవుటయేగాక, బ్యాంకును పోజరుకూడ జరపలేదు. అందువేత ఈ క్రింద నుదహరించిన వ్యక్తి తమ నగలను 28—10—75 లోగా విడిపించుకొనవలెనని, యీ బుణముతకు సంబంధించిన నగలను బ్యాంకు ఆవరణములో తేది: 30—10—75 సా. 4.30 గంటలకు బహిరంగముగా వేలము చేయబడునని లేక మరల ఎట్టి నోటీసుతో నిమిత్తము లేకుండా లేక మరియు యీ విషయమై వారికి తెలుపకుండా బ్యాంకుచే నిర్ణయింపబడగల మరొక తేదీనందు వేలంలో పరిష్కరింపబడగలదని ఈ ప్రకటనద్వారా తెలియచేయుటమైనది.

క్ర. సం.	జె. ఎల్. నెంబరు	పార్టీ పేరు, అడ్రసు	మొత్తము
1.	1107/72 dt. 18-11-72	Chilakala Pedda Gurumoorthy, S/o Thirupamanna, Cultivator, Tekke, Nandyal P.O	327.65

(సం) ఎన్. ఎస్. వి. సూర్యనారాయణ. మేనేజరు.

మీ డబ్బుకు రక్షణ కల్పించేందుకై
మేము మీ గుమ్మం వద్దకు వస్తాము.
మేము ఒక బ్రాంచీని
నేడు
22 అక్టోబరు 1975 నాడు
ఉస్మాన్‌గంజ్
(హైదరాబాద్)
యందు ప్రారంభించుచున్నాము.
★
ఎస్. సి. నాగర్,
చీఫ్ జనరల్ మేనేజర్,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హైదరాబాదు సర్కిల్.
సేవకొరకే స్టేట్ బ్యాంక్



వచ్చే బడ్జెట్‌లో వైద్య ఆరోగ్యాలకు ఎక్కువ మొత్తాలు

(స్వదేశ విశేషం)

తిరుమల, అక్టోబరు 20: చిత్తూరు జిల్లాలోని పీలేరులో ఏడిరోజుల క్రితం శిబిరానికి ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఎన్. కేశులరెడ్డి 18వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. తిరుపతిలోని ఎస్. వి. ఆర్. ఆర్. ఆస్పత్రి, వాయల్పాడు తాలూకాలోని చాతలు, ముఖ్యంగా వైశ్యుల సమష్టి ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహింపబడుతున్నది.

బదుంట్ల రూపాయల ఖర్చుతో నిర్మించబడిన మూడు వైద్య ఆస్పత్రి భవనాన్ని గవర్నరు ఆవిష్కరించారు. ఈ భవనంలోనే ఇప్పుడు నేత్ర చికిత్సా శిబిరం నిర్వహింపబడుతున్నది.

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖల అధికారి చేసిన విజ్ఞప్తికై ప్రభుత్వం రాష్ట్రంలోని ఆస్పత్రులకు పెద్దపెట్టున సహాయం చేయలేకపోయినా వచ్చే ఏడాది ఆస్పత్రులకు కావలసిన అవసరాల నన్నిటిని తప్పకుండా తీరుస్తుందని, వచ్చే ఏడాది బడ్జెటు (1976—77) పెట్టుబడిని మరెంతో పెంచవచ్చునని అందులో ఎక్కువ భాగం వైద్య ఆరోగ్య శాఖలకు కేటాయింపబడుతుందని శ్రీపోలిరెడ్డి తెల్పారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఆస్పత్రుల నిర్మాణానికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇచ్చిందని, ఇప్పుడు ఆస్పత్రులు నిర్మించడానికి వలికళాలను కొనడానికి, భవనాలను విస్తరించడానికి మున్నగు పనులను ఆర్థిక సహాయాన్ని కలిగించకుండా వాటి కర్మకు వాటిని వదలి వేయడం జరగదని ఆయన హామీ ఇచ్చారు. బడ్జెటులో ఎక్కువ భాగాన్ని ప్రభుత్వం విద్యా, వైద్యరంగాలపై ఖర్చుపెట్టాలనుకుంటున్నదని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో నేత్ర చికిత్సాశిబిరాల నిర్వహణకు పెద్దపెట్టున సహాయాన్ని అందిస్తానన్న విజ్ఞప్తికి సమాధానంగా శ్రీ కేశులరెడ్డి నేత్రచికిత్సా శిబిరాల నిర్వహణకు బడ్జెటులో ప్రత్యేకమైన కేటాయింపు ఏదీ లేదని, కాని ఐటీవల ప్రభుత్వం హైదరాబాదులోని సరోజినీదేవి నేత్ర వైద్యశాల రిటైర్డ్ సూపరింటెండెంటు డాక్టర్ శివారెడ్డి, ఆధ్వర్యంలో నేత్ర వైద్యశాస్త్రానికి సంబంధించి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయబడిందని, అందువల్ల భవిష్యత్తులో రాష్ట్రంలో ఏర్పాటయ్యే నేత్ర చికిత్సా శిబిరాల సంగతిని ఈ విభాగం చూసుకుంటుందని చెప్పారు.

జిల్లా కలెక్టరు శ్రీ ఎం. ఎన్. రాజాజీ అధ్యక్షత వహించారు. జిల్లాలో ఏడు కేంద్రాలలో నేత్ర చికిత్సా శిబిరాలను నిర్వహించాలని తాను నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.

ఎస్ వి ఆర్. ఆర్. ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టర్ రాధాకృష్ణనాయుడు, ఆస్పత్రి ప్రధాన నేత్ర వైద్యుడు, శిబిర నిర్వాహకుడు శ్రీ ఆర్. ముసలయ్యరెడ్డి ప్రసంగించారు.

శ్రీ జి. వి. చంద్రశేఖరరెడ్డి స్వాగత వచనాలు పల్కారు.

చిత్తూరు జిల్లాలో 11 సూపర్ బజార్లు

చిరువల, అక్టోబరు 21: చిత్తూరు జిల్లా వివిధ తాలూకా కేంద్రాలలో 11 సూపర్ బజార్లను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టరు శ్రీ రాజాజీ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

నవంబరు మొదటి నూరు వారాల్లో ఈ సూపర్‌బజార్లను ప్రారంభిస్తారని ఆయన వివరించారు.

జిల్లాలో వివిధ సాంఘిక సంక్షేమ పథకాల నిర్వహణకు ఒక సమగ్రమైన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాము. నవంబరు 1నుంచి 19 వరకు నిర్వహించే ఈ కార్యక్రమాలలో స్త్రీ శిశుసంక్షేమశాఖామంత్రి శ్రీమతి లక్ష్మీదేవి, టూరిజంమంత్రి శ్రీ దేవానందరావు ఈ కార్యక్రమాలలో పాల్గొంటారని కలెక్టరు చెప్పారు.

హరిజనులపై అత్యాచారాల విచారణకు ఉన్నతాధికార సంఘం

తిరుమల, అక్టోబరు 21: హరిజనులపై అత్యాచారాలను దర్యాప్తు జరపడానికి రాష్ట్రంలో ఒక ఉన్నతాధికార సంఘం నడుపుటకు నున్నదని, హరిజనులు నిర్భయంగా వారితో తమ కష్టనష్టాలను విన్నవించవచ్చునని మంత్రి శ్రీ డి. మునుస్వామి అన్నారు.

చంద్రగిరి తాలూకాలో హరిజన గిరిజన యువజన సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ మంత్రి ఈ విధంగా చెప్పారు.

శ్రీ సచ్చిదానందమూర్తి పదవీ స్వీకారం

తిరుపతి, అక్టోబరు 21: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షుడుగా నియుక్తులైన శ్రీ కె. సచ్చిదానందమూర్తి నిన్న ఆ పదవిలో చేరారు.

ప్రొద్దుటూరులో కుంభవృష్టి

ప్రొద్దుటూరు, అక్టోబరు 21: ఈ ఏడాది అక్టోబరులో ఇంతవరకు ప్రొద్దుటూరులో 372 మిలిమీటర్ల వర్షపాతం నమోదైంది. క్రిందిటేడాది అదేకాలంలో వర్షపాతం 45 సెం. మీ. మాత్రమే వున్నది.

గడచిన రెండు దశాబ్దాలలో వర్షపాతం ఎన్నడూ ఇంత ఎక్కువగా లేదని భావింపబడుతున్నది.

శుక్రవారం సంధ్యాప్రాంతంనుండి ప్రొద్దుటూరు, మైదుకూరు మధ్యగల కుందూనది పొంగిపొరలుతున్నది. అందువల్ల ఉభయ ప్రాంతాలమధ్య రాకపోకలు స్తంభించిపోయాయి.

గ్రామ పంచాయతీలపై ప్రత్యేక సంచిక

హైదరాబాద్, అక్టోబర్ 21:— పంచాయతీరాజ్య రజతోత్సవాల సందర్భంగా గ్రామ పంచాయతీలు సాధించిన కృషి వివరిస్తూ ఒక ప్రత్యేక సంచికను ప్రచురించడం జరుగుతుందని పశ్చిమ గోదావరి జిల్లా పంచాయతీరాజ్య చేంబర్ అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఒక ప్రకటనలో తెలిపారు. 1973—74 సంవత్సరంలో సమితి స్థాయిలో ఉత్తమమైన పంచాయతీలుగా ఎంపిక చేయబడిన 16 పంచాయతీలు, జిల్లా స్థాయిలో ఉత్తమ పంచాయతీ సమితిగా ఎంపిక చేయబడిన పంచాయతీ సాధించిన విజయాలు ఈ ప్రత్యేక సంచికలో ప్రచురించబడుతాయని ఆయన చెప్పారు.

ఎయిర్ ఇండియా చార్జీలు, రేట్ల పెరుగుదల

న్యూఢిల్లీ, అక్టోబరు 21: ఎయిర్ ఇండియా ప్రయాణికుల చార్జీలు, సరుకు రవాణా రేట్లు డిశంబర్ 1 నుంచి నూరు శాతం హెచ్చింపటానికి నిర్ణయించిందని యీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. కె. ఉన్ని విలేకరుల గోష్ఠిలో చెప్పారు. ముడి చమురు ధర యిటీవల 10 శాతం పెరిగినందువల్ల చార్జీలు, రవాణా రేట్లను పెంచవలసి వస్తున్నదన్నారు.

పోయినది

వెండి ఎర్రని 5 దుద్దులు కొమ్ముల సన్నగ జాడెడు ఉంటవి. కిడిచేలో మూడు మూళ్ల పుచారు ఉంటుంది. రాత్రి 11—30 గంటలకు దొంగలు తోలుకొని వెళ్లినారు. సిద్ధు ఆచారికి తెలాలి తాలూకా చిలువూరు కుర్రా బుచ్చయ్యగారి అడ్రసుకు తెలియజేయవలయును. తెలియజేసినవారికి బహుమతి ఇవ్వబడును.

సుఖ దాంపత్య జీవితం పొందండి
భారత ప్రఖ్యాత డా. రాయ్ (Govt. Regd)
సెక్స్ స్పెషలిస్ట్‌లో సంప్రదించండి.
లక్ష్యసిద్ధము, శీఘ్రస్కలనము, సుఖవ్యాధులు, పురుష కళ్యము, హస్తప్రయోగములవల్ల సరసము బలహీనత కోల్పోయిన యౌవన జీవితము పొందండి.
సంప్రదించు వేళలు: ఉ. 8 నుండి మ. 1 వరకు, సా. 4 నుండి రాత్రి 9.30గం.వరకు
రాయ్ మెడికల్ హాల్
ఆలంకార్ టాకీస్ ఎదుట, గాంధీనగర్, విజయవాడ—3. ఫోన్: 74658

ఉషా
'ఇ' టైప్ ఇన్సులేటెడ్
ఎలక్ట్రిక్ మోటార్లు
నాణ్యానికి ప్రసిద్ధికెక్కాయి.


ఉషా ఎలెక్ట్రిక్ మోటార్లు
3, 5, 7.5 హార్స్‌పవర్‌లలో మూడు సమూనాల్లో దొరుకుతాయి.
ఉషా 'ఇ' టైప్ ఇన్సులేటెడ్ ఎలక్ట్రిక్ మోటార్లు విక్రయించాలని ఆసక్తివున్న డీలర్లు ఈ క్రింది చిరునామాకు వ్రాయవచ్చు:
ఎల్లైడ్ సేల్స్ కార్పొరేషన్
183/184, మోడి మేన్షన్ రెండవ అంతస్తు, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.

గృహకృత్యాలలో సైతం స్త్రీ పురుషులకు సమాన వాటా

పూనే, అక్టోబరు 21: గృహ కృత్యాలలో స్త్రీలతో సమానంగా పురుషులుకూడ పాలుపంచుకోవాలని, అప్పుడే స్త్రీలు తమ సామాజిక బాధ్యతలను తగినంతగా నిర్వర్తించగలరని మహిళల విమోచనకు సంబంధించిన రెండు రోజుల సమావేశం తన వన్నెందంశాల తీర్మానంతో ముగిసింది.

ఈ సమావేశం నిన్నటితో ఇక్కడ పూర్తయింది.

ఈ సమావేశానికి ('సంయుక్త స్త్రీ ముక్తి సంఘర్షణ పరిషత్తు') మహారాష్ట్రలోని, కర్నాటకలో కొన్ని ప్రాంతాలలోని వివిధ వృత్తులకు చెందిన మహిళలు 590 మందికి పైగా హాజరయ్యారు.

బొంబాయికి చెందిన ప్రముఖ అర్థశాస్త్రజ్ఞురాలు ప్రొఫెసరు శ్రీమతి నళినీ పండిట్ సమావేశానికి అధ్యక్షత వహించారు. యుగయుగాలనుంచి అబలత్వం అనే ముసుగు ఒకరిపై ఆధారపడివుండటం, మూఢనమ్మకాలకు స్వస్తిచెప్పి మానవకార్యకలాపాలకు సంబంధించిన ప్రతి ఒక్క రంగంలో పురుషులతో సమానత్వం సాధించడానికి కృషి చేయాలని ఆమె స్త్రీలకు విజ్ఞప్తి చేసింది.

సర్వత్రా స్త్రీలను కొల్లగొట్టుకోవడానికి వ్యతిరేకంగా ఒక ఉద్యమాన్ని నిర్వహించడానికి మహిళాదళాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ఆమె నొక్కివెప్పారు.

ఉద్యోగాల గ్యారంటీ పథకం సరిగా అమలు చేయబడుతున్నది, లేనిదీ పర్యవేక్షించడానికి మహిళా అధికారులను నియమించాలని తీర్మానం కోరింది.

స్త్రీలకు ఉచిత సాంకేతిక, వృత్తి సంబంధమైన విద్య నేర్పడానికి తగుసౌకర్యాలను కలిగించాలని, ఇందుకు విద్యాసంస్థలను, ఉచిత వసతి గృహాలను నెలకొల్పాలని సమావేశం కోరింది.

స్త్రీలపై విస్తృతంగా జరుపబడుతున్న దౌర్జన్యాలు, అత్యాచారాలను, అవమానపరచడాన్ని ప్రకటనల పటిష్టంగా నారు గురికాబడుతున్న అవహేళనను తీర్మానం తీవ్రంగా ఖండించింది.

వక్తలలో ఒక ఆదివాసీ స్త్రీ, దేవదాసి వున్నారు.

వియత్నాం, అమెరికా, జపానులలో స్త్రీల విమోచనకు జరుపబడుతున్న పోరాటంతో పోలుస్తూ పోస్టర్లు, చిత్రాలు, పటాలద్వారా స్త్రీల దుస్థితిని వివరించే అపూర్వమైన ప్రదర్శన ఏర్పాటు చేయబడింది.

మహిళా మండలి విరాళాల సేకరణ

కడప, అక్టోబరు 21: తమ్మలమడుగులోని కమ్మూరిబా మహిళామండలి సభ్యులు మండలి అధ్యక్షురాలు పి. తాయారమ్మ నాయకత్వంలో ఇంటింటికి వెళ్ళి ప్రధాని వరద సహాయ నిధికి వెయ్యి రూపాయిలను విరాళాలు క్రింద సేకరించి, ఆ మొత్తాన్ని ప్రధాని వరద సహాయనిధికి జమకట్టారు. మహిళా మండలి పూనికపై ప్రభుత్వ, క్వాసీ గవర్నమెంటు సంస్థల్లోని ఉద్యోగులు ఒక రోజు జీతాన్ని విరాళంగా ఇచ్చారు. సంచాయతీ సమితి సభ్యులు ఒక సమావేశానికి తీసుకునే ఫీజును విరాళంగా ఇచ్చారు.

(స్వ. వి.)

ఏలూరులో నాట్య నాటక పోటీల

ఏలూరు, అక్టోబరు 21: స్థానిక హిందూ యువజనసంఘం డిశంబరు 20 నుండి 24 వరకు రాష్ట్రస్థాయిలో సాంఘిక నాటక, కూచిపూడి నృత్య పోటీలు నిర్వహించనున్నది.

ఉత్తమ నాటక ప్రదర్శనలకు రోలింగు షీల్డులు రు. 1116, రు. 516 నగదు బహుమతులు, వ్యక్తిగత బహుమతులు కూడా వుంటాయి. ఉత్తమ నృత్య ప్రదర్శనలకు రు. 500 రోలింగు షీల్డు, రు. 250 రోలింగు షీల్డు బహుమతులు కూడాఉంటాయి.

వివరాలకు నవంబరు 5 లోగా శ్రీ లింగమల్లు, శ్రీ రాంప్రసాద్, కన్వీనరు, నాటక పోటీలు, వై. యం. హెచ్. ఏ. ఏలూరు వ్రాయాలి. (స్వ. వి.)

నాట్యసంఘం అధ్యక్షుడుగా శ్రీ బి. కృష్ణంరాజు ఎన్నిక

హైదరాబాద్, అక్టోబరు 21: ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం కార్యవర్గం ఈనెల 16వ తేదీన ఇక్కడ సమావేశమై శ్రీ బి. కృష్ణంరాజును అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. శ్రీ కె. వి. గోపాలస్వామి అధ్యక్ష పదవికి రాజీనామా చేసినందున ఈ ఖాళీ ఏర్పడింది.

రాష్ట్ర నాట్య సంఘం ఏర్పడినప్పటి నుండి శ్రీ రాజు వివిధ హోదాల్లో ఈ సంస్థతో సంబంధాలు కలిగివున్నారు. శ్రీ రాజు భారతీయ నాట్య సంఘానికి కూడా ఉపాధ్యక్షులుగా ఉన్నారు.

రాష్ట్ర నాట్య సమ్మేళనము, సంఘం సర్వ సభ్య సమావేశం అనంతపురంలో జరపాలని కూడా కార్యవర్గం నిర్ణయించింది.

వర్ణాంతర వివాహాలు: కేంద్రమంత్రులకు సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 21: వర్ణాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు జన్మించిన పిల్లలకు ఉద్యోగాలలో ప్రాధాన్యం కల్పించడానికి చట్టరీత్యా హామీనిస్తే ఇట్టి వివాహాలకు ప్రోత్సాహం ఇచ్చినట్లవుతుందని సాంఘిక సంక్షేమమంత్రి శ్రీ బాబ్జాం జీవనమూర్తి, దేశీయాంగమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని, న్యాయమంత్రి శ్రీ వోం మెహతాను నిన్న కలుసుకున్నప్పుడు ఒక సూచన చేశారు.



జోలోన్
అన్ని కాలాలలోనూ
మీయొక్క అన్ని రకాల
పంటలను రక్షిస్తుంది

మీ యొక్క అన్ని రకాల పంటలను పీడించే క్రిమికీటకాలను పూర్తిగా అరికట్టి ఒకే ఒక సాటిలేని కీటక నాశని జోలోన్. దీనితో మీ పైరులన్నీ ఏపుగా పెరుగుతాయి. తద్వారా మీకు మేలయిన దిగుబడులు, అధికలాభాలు.
జోలోన్ వాడి అధిక లాభాలను ఆర్జించుకోండి.
మార్కెట్ చేసే వారు:
హోల్టాన్ లిమిటెడ్
కెమికల్స్ డివిజన్
బొంబాయి . అహమ్మదాబాద్
సికింద్రాబాద్ . న్యూ ఢిల్లీ
కలకత్తా . మద్రాసు
బెంగుళూరు.

తయారు: మైసూరు ఎగ్రోకెమికల్స్ (ఆంధ్ర)
18/257, వన్నెచ పాలయ్య వీధి, గాంధీనగరం, విజయవాడ—3.

వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రెండున్నర లక్షల యాత్రికులు

తిరుపతి, అక్టోబరు 21: బస్టాండ్ రోడ్డుపై బస్సుల రవాణా తిరుమల—తిరుపతి చేపట్టినంనుంచి ఆర్. టి. సి. స్వీకరించిన తర్వాత ఈ సంవత్సరం బ్రహ్మోత్సవాలకు సమారు రెండున్నర లక్షలమంది యాత్రికులు వచ్చినట్లు, లెక్కలవల్ల తెలుస్తున్నది.

క్రిందటి ఏడాదికంటె ఈ సంవత్సరం 56 శాతం ఎక్కువ యాత్రికులు శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనార్థం వచ్చారు. వారికోసం 210 బస్సులను ఆర్.టి.సి. నడిపింది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలనుంచి 80 వేల మంది ప్రయాణీకులను ఆర్.టి.సి. బస్సులు తిరుపతికి తీసుకువచ్చాయి.

ఇంత మంది ఎక్కువ ప్రయాణీకులు వచ్చినా—గరుడోత్సవం, రథోత్సవం సందర్భాలలో బుక్కింగుసంబంధ పొడవైన క్యూలో గంటల తరబడి నిలబడటం తప్పిపోయింది. ప్రయాణీకులకోసం బుకింగ్ కౌంటర్లు ఎదురు చూస్తున్నట్టుగా నిపించింది.

రవాణాశాఖ డిప్యూటీ మేనేజరు శ్రీ అనంత, చీఫ్ఎగ్జిక్యూటివ్ శ్రీ సుబ్బారావు,డిపోమేనేజర్లు శ్రీయుతులు భాస్కర్, విటల్,ప్రసాద్, రాజు బ్రహ్మోత్సవం పది రోజులూ ప్రయాణీకుల సౌకర్యంకోసం బాగాకృషి చేశారు.

పె. జా. విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

తిరుమల, అక్టోబరు 21: ప్రధాని 20 అంశాల ఆర్థిక కార్యక్రమంక్రింద చిత్తూరు జిల్లాలో షెడ్యూల్డ్ కులాలు,తెగల విద్యార్థులకు 68వేల జాతీయం చేయబడిన పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయడమైనదని జిల్లా కలెక్టరు శ్రీ ఎం. ఎన్. రాజాజీ విలేకరులకు చెప్పారు. జిల్లాలో షెడ్యూల్డ్ కులాలవారు, తెగలవారికి ఇళ్ల స్థలాలు పంచి యిచ్చేందుకు ఒక బృహత్పథకము రూపొందించబడుతున్నదని ఆయన చెప్పారు.

సత్యవేడు తాలూకాలో షెడ్యూల్డ్‌కులాలు, తెగల వారికి ఇళ్లస్థలాలు యివ్వడానికై ప్రభుత్వం దరఖాస్తులను కోరగా, ఒక్క దరఖాస్తు కూడా రాలేదని, దీనినిబట్టి యీ తాలూకాలో యీ రెండు తరగతుల వారందరికి ఇళ్ల స్థలాలు యిచ్చినట్లు నిదిలమవుతున్నదని ఇళ్ల స్థలాల పంపిణీ నివ్వడంలో తాలూకాసీమలో చిత్తూరుజిల్లా అగ్రస్థానంలో వున్నదని కలెక్టరు వివరించారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలపై కాంగ్రెస్ ఆందోళనకు అధిష్ఠానవర్గ వైముఖ్యం

న్యూఢిల్లీ, అక్టోబరు 21: ప్రతిపక్షాలు అధికారంలో గల రాష్ట్రాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై కాంగ్రెస్ పార్టీ విభాగాలు ఆందోళనలు నిర్వహించవచ్చని కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం అభిప్రాయపడదు.

గుజరాత్‌లో బాబూభాయ్ పటేల్ మంత్రి వర్గానికి వ్యతిరేకంగా రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఆందోళన చేయటానికి నిశ్చయించిన సందర్భంగా ఈ సలహా పునరుద్ఘాటించ బడింది.

రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ సోలంకీతో సహా పలువురు గుజరాత్ కాంగ్రెస్‌నాయకులు ఈ వారారంభంలో సంప్రతింపుల కొరకు ఢిల్లీ వచ్చినప్పుడు ఈ సలహా యివ్వబడింది.

నిరుద్రిక్తతపై అమెరికా, చైనా భిన్నాభిప్రాయాలు

సెకింగ్, అక్టోబరు 21 : నిరుద్రిక్త పరిస్థితి విషయంలో అమెరికా, చైనాల మధ్య గల భిన్నాభిప్రాయాలు రచ్చకెక్కాయి.

చైనా విదేశాంగమంత్రి బియావో కువాన్—హువా అమెరికా విదేశాంగ మంత్రి డా: కిసింజర్ గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో జరిగిన ప్రసంగాలలో ఈ విషయం బయట పడింది.

రష్యా విషయంలో అమెరికాను తన దృక్పథానికి మళ్ళించాలనే ఉద్దేశంతో శ్రీ కువాన్ హువా యిలా అన్నారు.

'పెత్తందారీ తనంతో వ్యవహరించే పద్ధతి కుక్క కాటుకు చెప్పుదెబ్బ అనే పద్ధతి పోరాటమే. వాస్తవాని విస్మరించి భ్రమలోపడి ఆశావాదానికి దిగి ప్రయోజనం లేదు. అందువల్ల విస్తరణవాదానికి ప్రోత్సాహం లభిస్తుంది. ఒక కొత్త దశను అందుకున్నది నిరుద్రిక్త వాతావరణం కాదు. కొత్త ప్రపంచ యుద్ధ ప్రమాదం పెరుగుతున్నది.' ఈ ప్రసంగంలో అమెరికా రష్యాచే మోసగించ బడుతున్నదని చైనా భావిస్తున్నట్లు ఆయన విదితం చేశారు. హెల్సింకీ ప్రకటనను దృష్టిలో వుంచుకొని అన్న మాటలివి.

అయితే డా: కిసింజర్ ఈ అభిప్రాయంతో ఏకీభవించ లేదు. షాంఘై ప్రకటనలో పేర్కొన్న విధంగా పెత్తందారీతనాన్ని అమెరికా నిరోధిస్తుంది. అయితే అనవసర సంఘర్షణలు రాకుండా చూడటానికి అన్ని ప్రయత్నాలూ చేస్తుంది. ఈ విషయంలో వాస్తవాలను ఆయా దేశాల చర్యలనూ గమనించి వ్యవహరిస్తుంది' అన్నారు.

ఢిల్లీ ఆంధ్రుల దసరా ఉత్సవాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 21 : రాజధానిలో నివసించే తెలుగువారి విద్యా, సాంస్కృతిక కార్యక్రమాల అభివృద్ధికి ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ స్థానిక తెలుగు సంస్థల సహకారం తీసుకుంటున్నదని, విస్తృతమైన ప్రయోజనాలు సాధిస్తున్నదని శ్రీ బుర్రా వెంకటప్పయ్య ఇక్కడ దసరా ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ అన్నారు.

ఈ సందర్భంగా 'కన్యాశుల్కం' నాటకం ప్రదర్శించడం ఇక్కడి తెలుగువారి తెలుగుతనాన్ని— వారి అభిమానాన్ని చాటి చెప్పుతున్నదని ముఖ్యఅతిథిగా విచ్చేసిన చీఫ్ జస్టిస్ శ్రీ టి. వి. ఆర్. తాతాచారి పేర్కొన్నారు.

ఢిల్లీలో వుంటున్న తెలుగువారు దేశంలో సాంస్కృతికమైన ఐక్యత తీసుకురావడానికి ప్రయత్నించాలని ఆయన ప్రబోధించారు.

కార్యదర్శి శ్రీ ఎస్. వి. ఆర్. రావు స్వాగతం చెప్పారు. ఆటలలో నెగ్గిన వారికి శ్రీ తాతాచారి బహుమతులు వంచిపెట్టారు.

దక్షిణ ఢిల్లీ ఆంధ్రసంఘం కార్యదర్శి శ్రీ పి. వి. దాసు వందన సమర్పణ చేశారు.

అశ్వాలపై ఆశలు చంపుకోజాలని 86 మంది అరెస్ట్

మద్రాస్, అక్టోబరు 21 : అధ్వజ దేవతలుగా అశ్వాలపై ఆశలు పెంచుకున్నవారు ఒక విధాన ఆ ఆశలను చంపుకోలేరు. మద్రాస్‌లో గుర్రపు పందాలు నిషేధించబడటంతో పందాలపై వేయవలసిన డబ్బు ఏమి చేయటమా అన్న తహ తహ అనేక మందిలో బయలుదేరింది. ఆ తహ తహను గమనించిన కొంత మంది బెంగుళూరు, హైదరాబాద్ రేసులకు పందాలు తీసుకుంటాం అంటూ బయలుదేరారు,

అలాంటి వారి ఏజన్సీగా చెప్పబడుతున్న ఒక ఏజన్సీపై పోలీసుల నిన్న దాడి చేశారు. రు. 12050 నగదును, పందాలకు సంబంధించిన కొన్ని పత్రాలను, ఏజన్సీ యజమానినీ, అతని సిబ్బందినీ, పందెం వేయవచ్చినవారినీ పట్టుకున్నారు. మొత్తం 86 మందిని అరెస్ట్ చేశారు.

శ్రీమతి లక్ష్మీదేవి పర్యటన కార్యక్రమం

హైదరాబాదు, అక్టోబరు 21: రాష్ట్ర మహిళా, శిశుసంక్షేమశాఖలమంత్రి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి అక్టోబరు 25 శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు కారులో హైదరాబాదునుండి అనంతపురానికి బయల్దేరి వెళ్తారు. 26 నఉదయం పదింటికి ఆమె అనంతపురంనుండి బయల్దేరి 11 గంటలకు కల్యాణదుర్గం చేరుకుని మాంబడూరు సమితి ప్రాంతంలో పర్యటిస్తారు.

27 వ తేదీన ఆమె కల్యాణదుర్గం సమితి ప్రాంతంలో పర్యటిస్తారు. ఆ రాత్రి అనంతపురం చేరుకుంటారు. 28,29,30 తేదీలలో అనంతపురంలో అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంలో జరిగే ఉత్సవాలలో పాల్గొంటారు. 31 వ తేదీ ఉదయం ఆరుగంటలకు అనంతపురం నుండి బయల్దేరి తొమ్మిది గంటలకు కర్నూలు చేరుకుంటారు. కర్నూలులో ఆమె రాజకీయ మహాసభ, అంతర్జాతీయ మహిళా సంవత్సర ఉత్సవాలలో పాల్గొంటారు. నవంబరు 1 వ తేదీ ఉదయం ఎనిమిదింటికి కర్నూలునుండి బయల్దేరి మధ్యాహ్నం పన్నెండు గంటలకు కడప చేరుకుంటారు. సాయంత్రం ఐదింటికి అంతర్జాతీయ మహిళా సంవత్సర ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొంటారు నవంబరు 2 వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటకు కడపనుండి బయల్దేరి ఆ రాత్రి నదింటికి హైదరాబాదుకు తిరిగివస్తారు.

వ్యవసాయ కూలీల హక్కుల పరిరక్షణ

కేంద్రమంత్రి సూచన

కొట్టాయం అక్టోబర్ 21: వ్యవసాయ కూలీలకు కొన్ని హక్కులను పదుపు యూనియన్ కల్పించడానికిగానూ అన్ని రాష్ట్రాలూ కేరళ చూపించిన మార్గాన్ని అనుసరించాలని కేంద్ర కార్మికమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి సూచించారు. కేరళ వ్యవసాయ కూలీల చట్టం మార్గదర్శకమైన మంచి శాసనమని ఆయన అభివర్ణించారు.

దేశీయకర్షక తొయిలాలి సమాఖ్య కంజీరలంలో ఏర్పాటు చేసిన మూడురోజుల సదస్సు ముగిసిన సందర్భంలో మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు శాసనంద్వారా తమకు సంక్రమించిన కోర్కెలన్నీ సవ్యంగా అమలు జరిగేటట్లు చూసుకునేందుకుగాను ఒక వ్యవస్థగా ఏర్పడాలని, కలిసి పనిచేయాలనీ ఆయన చెప్పారు.

సామాజిక పరివర్తనం తీసుకురావడంలో వ్యవసాయకార్మికులు ముఖ్యమైన పాత్రను నిర్వహించవలసివున్నదని, పారిశ్రామిక కార్మికులు మాత్రమే ఈ పనిని చేయలేరని మంత్రి అన్నారు.

భారత యుద్ధంపై వేగిరపాటు నిర్ణయాలువద్దు: సిన్హా హితవు

బిజు బోర్, అక్టోబరు 21 : గ్రీసురోమన్ నాగరికత పరవడిలో చరిత్ర కారులైన వారు ఆ నాగరికతలే సింధు నాగరికత కన్న ప్రాచీనమైనవని ఆదిలోఅనుకున్నా, ఆతరువాత భారతీయ నాగరికతే ప్రాచీనమైనదనిగుర్తించారనీ, అందువల్ల భారత చరిత్ర కారులూ, వేద పండితులు మహాభారత యుద్ధం విషయంలో తొందరపాటు నిర్ణయాలకు రాకూడదనీ, సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా అన్నారు. మహాభారత యుద్ధం విషయంలో మరింతగా పరిశోధనలు జరపాలనీ, ఆ యుద్ధానికి సంబంధించిన ప్రాంతాలలో త్రవ్వకాలు సాగించాలనీ ఆయన కోరారు.

విదుర్ సేవా ఆశ్రమంవారు మహాభారత యుద్ధ కాల నిర్ణయం, విషయంలో ఏర్పాటు చేసిన మూడు రోజుల సదస్సును ప్రారంభిస్తూ శ్రీ సిన్హా, భారత చరిత్రపైనా, సింధులోయ నాగరికతల పైనా విన్సెంట్ స్మిత్, సర్ జాన్ మార్షల్ వెల్లడించిన అభిప్రాయాలను ప్రస్తావించి వారి అభిప్రాయాలు ఆ తరువాత జరిగిన పరిశోధనల వల్ల తప్పని ఋజువయ్యాయన్నారు.

'మొహంజో దారో, హరప్పా నాగరికతలు, స్థానికమైనవనే సిద్ధాంతాన్ని ఈ పాశ్చాత్య చరిత్ర కారులు ప్రతిపాదించారు. అయితే ఇతర పాశ్చాత్య భారతీయ చరిత్రకారులు సాగించిన త్రవ్వకాల వల్ల ఈ నాగరికతలు బాబిలోనియా, ఈజిప్ట్ నాగరికతలంత ప్రాచీనమైనవీ అన్న విషయం ఋజువైంది' అని శ్రీ సిన్హా అన్నారు.

హజ్ యాత్రికులకు విదేశీ ద్రవ్యం

బొంబాయి, అక్టోబరు 21 : హజ్ యాత్రకు వెళ్లే వారికి ఈ దిగువవిధంగా విదేశీద్రవ్యాన్ని కేంద్ర ప్రభుత్వం అనుమతించింది. సముద్ర మార్గాన వెళ్లేవారికి 1950 సౌదీ రియాల్, అంటే రూ. 5109/—లు. విమానంలో వెళ్లేవారికి 1850 సౌ. రి. అంటే రూ. 4847/— యాత్రకు వెళ్లేవారికి ఆయా రూపాయి మొత్తాలను లోన్, లేదా స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా డ్రాఫ్ట్ రూపాన వెంట తెచ్చుకొని బొంబాయిలో వాటిని సౌదీ రియాల్‌గా మార్చుకోవాలి.

పాఠ్యపుస్తకాలపై పోస్టేజి స్టాంపులు ముద్రించిన అటలు

హైదరాబాదు, అక్టోబరు 21: ఈ ఏడాది రాష్ట్రంలో రెండు పాఠ్యపుస్తకాల అట్టలపై రంగుల్లో పోస్టల్ స్టాంపులు ముద్రించబోతున్నారు.

పాఠ్యపుస్తకాలపై పోస్టేజి స్టాంపులు ముద్రిస్తే, విద్యార్థులకు విజ్ఞానదాయకంగా వుండడమే గాక, స్టాంపులు సేకరించి భద్రపరిచే అలవాటు వారిలో వస్తుందనీ ప్రభుత్వం భావిస్తున్నదని పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ పి. ఎస్. రాఘవాచారి ఇక్కడ పత్రికా లేఖరులతో మాట్లాడుతూ అన్నారు. గుజరాత్‌లో ఈ రకమయిన ఏర్పాటు ప్రజాస్పందాన్ని పొందిందని ఆయన చెప్పారు. రాష్ట్ర విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ఆంధ్రప్రదేశ్‌లో ఇలా చేయడానికి అంగీకరించారని పి. యం. జి. అన్నారు.

స్త్రీల స్థితిగతులు మెరుగుపరిచే ప్రణాళిక

ఆగ్రా, అక్టోబరు 20 : భారతీయ మహిళల స్థితిగతులను మెరుగుపరచడానికి ఒక ప్రణాళికను జారీ చేయాలని, దాని అమలుకు ఒ గడువును నిర్ణయించాలని కాంగ్రెసు నాయకులు శ్రీమతి తారకేశ్వరీ సిన్హా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అంతర్జాతీయ మహిళా సంవత్సర సందర్భంలో 'భారత్‌లో మహిళలు' అనే అంశంపై రెండు రోజుల సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ ఈ ప్రణాళిక స్త్రీలకు ఇంతకన్నా మంచి విద్యా సౌకర్యాలను, ప్రోత్సాహాలను కలిగించాలని, వారు తమ హక్కులు, సౌకర్యాలను గురించి తెలుసుకునేట్టు చూడాలని ఆమె కోరారు. దీనికి సంబంధించి స్త్రీల పరిస్థితిని మెరుగుపరచాలని కూడా ఆమె సూచించారు.

స్త్రీలకు వారి హక్కులు నిరాకరింపబడకుండా చూడటానికి మహిళా సంస్థల ప్రతినిధులు, తదితరులతో నిఘా సంఘాన్ని ఏర్పాటు చేయాలని కూడా ఆమె కోరారు. ప్రధాని సచివాలయంలో శాశ్వత మహిళా విభాగాన్ని సృష్టించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం కార్యవర్గం

హైదరాబాద్, అక్టోబరు 21: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘ రాష్ట్ర ప్రతినిధివర్గం సమావేశమై ఈక్రింది 'కార్యవర్గ సభ్యుల'ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు:—శ్రీ కె. ఆర్. నరసింహారెడ్డి (ప్రభుత్వ జూనియర్ కళాశాల, వంగారెడ్డి), ప్రధాన కార్యదర్శి: శ్రీ ఎస్. ఎస్. ప్రసాద్ (ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదిలాబాద్), ఆర్థిక కార్యదర్శి: శ్రీ యం. రవిప్రకాశ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆలియా), ఉపాధ్యక్షులు: శ్రీ టి. విద్యాసాగర్ కార్యదర్శి: శ్రీ జి. క్రాంతిప్రకాశ్ కోశాధికారి: శ్రీధరరావు, కార్య నిర్వాహక సభ్యుడు: (ఎ. వి. యస్. శర్మ.

సమావేశములో ముఖ్యముగా తమ ఉద్యోగముల క్రమబద్ధము, వేతనాల పునఃపరిశీలనను గురించి, యింకా అనేక సమస్యలపై, సుదీర్ఘముగా చర్చించి, వీలైనంత త్వరితముగా తమ సమస్యలను పరిష్కరించవలసిందిగా, ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేసినారు.

"ఇరవై సూత్రాల—ఆర్థిక" కార్యక్రమమును బలపరుస్తూ అమలు జరుపుటలో సభ్యులు సంపూర్ణ సహకారాలను అందివ్వడానికి సంసిద్ధత ప్రకటించారు. ఇంకా 'సంస్థా'పరమైన కార్యక్రమాలలో, మిగిలిన అంశాలపై నిర్ణయాలు తీసుకొని, అమలు జరుపు బాధ్యతను కార్యవర్గానికి, ప్రధాన కార్యదర్శికి అప్పగించారు. ఈ సంఘానికి సంబంధించిన విషయములన్నియు ఉత్తర ప్రత్యుత్తరములకు ప్రధాన కార్యదర్శి చిరునామానే 6—4, ఆర్. టి. బర్కత్‌పురా, హైదరాబాదు—27 అధికారి చిరునామగా నిర్ణయించి అందరకు తెలియపర్చడమయినది. ప్రధాన కార్యదర్శి, కృతజ్ఞతాభివందనములతో సమావేశం ముగిసింది.

ప్రధాని నిధికి గిరిరాజ కళాశాల విరాళం

నిజామాబాద్, అక్టోబరు 21: స్థానిక గిరిరాజ ప్రభుత్వ కళాశాల విద్యార్థులూ— అధ్యాపకులూ ప్రధాని కరువు బాధితుల సహాయ నిధికి రు. 1000 లు పోగు చేశారు. ప్రిన్సిపాల్ శ్రీ తెన్నేటి పూర్ణచంద్రరావు బ్యాంకు డ్రాఫ్ట్ ద్వారా దానిని కలెక్టర్ శ్రీ ప్రతాప్ కరన్‌కు అందజేశారు.

(స్వ. వి.)

నారాయణఖేడ్ సమితి సర్వసభ్య సమావేశం

నారాయణఖేడ్, అక్టోబరు 21 : స్థానిక పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం శ్రీ అప్పారావు పాటిల్ అధ్యక్షతన జరిగింది.

మాపిస్‌హల్లి గ్రామం అంబాడా సర్పంచ్ ఈ సమావేశంలో ప్రమాణ స్వీకారం చెయ్యడం ఒక విశేష ఆకర్షణ.

నారాయణ ఖేడ్‌లో టౌన్‌షిప్ ఎక్కేంబ నిర్మాణానికి కొంత స్థలాన్ని కేటాయిస్తూ ఈ సమావేశం తీర్మానించింది.